అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

మంగళవారం 23 మే 2023



నిర్వాసితులకు చెక్కులు అందజేత

నవతెలంగాణ-మర్రిగూడ

మండలకేంద్రంలోని భారతిగార్డెన్‌లో సోమవారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి శివన్నగూడెం రిజర్వాయర్‌లో ఇంటి స్థలాలు కోల్పోయిన చర్లగూడెం గ్రామస్తులకు చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ దంటు జగదీశ్వర్,తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో జే.వెంకటేశ్వరరావు, సర్పంచ్ నల్ల యాదయ్య,ఎంపీటీసీ సరిత నగేష్, నిర్వాసితులు పాల్గొన్నారు.

ఉష్ణోగ్రతలు

	గరిష్ఠ	కనిష్ఠ
నల్లగొండ	41.0	22.8
సూర్యాపేట	44.8	33.3
యాదాద్రిభువనగిరి	41.3	25.3

సమస్యల పరిష్కారం కదంతొక్కిన వీవోఏలు

- కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తం
- 400 మంది అరెస్టు, విడుదల
- వేతనాలు పెంచే వరకు పోరాటం ఆగదు
- సమ్మెపై నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ నేడు నిరసనలు
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి



నవతెలంగాణ నల్గొండ కలెక్టరేట్

సమస్యల సాధన కై వీవోఏలు కదం తొక్కారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత 36 రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో తెలంగాణ ఐకేపీ వీవోఏ ఉద్యోగుల సంఘం (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ ముట్టడి చేపట్టారు. ఈ ముట్టడికి జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన వివోలతో కలెక్టరేట్ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. కాగా పోలీసులు ముందస్తు చర్యగా ప్రధాన ద్వారానికి తాళం వేశారు. గేట్ బయట శాంతియుతంగా తమ నిరసన వ్యక్తం చేస్తున్న సుమారు నాలుగు వందలకు పైగా వివో ఏ లను పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి బలవంతంగా లాక్కెళ్లే ప్రయత్నం చేయగా ఇరువురి మధ్య తోపులాట జరిగి ఉద్రిక్తత కు దారితీసింది. పోలీసులు నిరసన తెలుపుతున్న నాయకులు, వివో లను బలవంతంగా అరెస్టు చేసి వివిధ ప్రాంతాలలోని పోలీసు స్టేషన్లకు తరలించారు. నల్లగొండ లోని వన్ టౌన్, టూ టౌన్, రూరల్, అదేవిధంగా తిప్పర్తి, మునుగోడు మండల కేంద్రంలలోని పోలీస్ స్టేషన్ ల కు తరలించి మధ్యాహ్నం తర్వాత విడుదల చేశారు. ఈ సందర్భంగా ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ ఐకెపి వివో ఏ ఉద్యోగుల వేతనాలు పెంచే వరకు పోరాటం ఆగదని మరింత ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో 18 వేల మంది వివోఏలు 40 లక్షల డ్వాక్రా సంఘాల మహిళలను సామాజికంగా ఆర్థికంగా ముందు తీసుకుపోవడంలో ఐకెపి వివోఏలు గొప్ప పాత్ర నిర్వహిస్తున్నారని అన్నారు. వీవో ఏలు మండుటెండల్లో తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా గత 36 రోజులుగా సమ్మె చేస్తున్న కనీస కనికరం లేకుండా ప్రభుత్వం దున్నపోతు మీద వాన పడ్డ చందంగా వ్యవహరించడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. కార్మికులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వాలు బతికి బట్ట కట్టలేదన్నారు. సమ్మెపై నిర్బంధాన్ని, అక్రమ అరెస్టులను వ్యతిరేకిస్తూ నేడు నిరసన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఐకెపి వివో ఏలు అడుగుతున్న డిమాండ్లేవి గొంతెమ్మ కోరికలు కాదని కనీస వేతనం26 వేలు,సెర్ప్ ఉద్యోగులుగా గుర్తింపు, అర్హత గల వారిని సిసిలుగా నియమించుట,గుర్తింపు కార్డులు, ప్రమాద బీమా ఇవి ఏవి ప్రభుత్వానికి అమలు చేయడానికి అలవికానివి కూడా కాదని అన్నారు. అయినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వం సమ్మె పట్ల కాలయాపన ఇలాగే కొనసాగితే ఈనెల 29న సెర్ప్ సీఈఓ ముట్టడి చేస్తామని ఆ తర్వాత సమ్మె మరింత సమరశీలంగా మారుతుందని హెచ్చరించారు. అదిరించి. బెదిరించి సమ్మెను విచ్ఛిన్నం చేయాలనుకుంటే మూర?త్వం అవుతుందని అన్నారు. ఆడబిడ్డలు తమ తోటి ఉద్యోగులు హక్కుల కోసం పోరాడుతుంటే సీసీలు, ఏపీఎంలు వేధింపులకు గురి చేయడం సరైనది కాదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్, వీవోఏల సంఘం జిల్లా అధ్యక్షుడు కె శరత్, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ దుర్గయ్య,సంఘం జిల్లా నాయకులు జంగయ్య,ఎస్.కె సైదా బేగం,ఎం మంగమ్మ, అహల్య, వై. కోటిరెడ్డి, సుమీల,రేణుక,చంద్రకళ నాగమణి,సులోచన,లక్ష్మి,జి.సువర్ణ, భద్రయ్య, సంధ్యపుష్పలత, ముని నాయక్,అజయ్, నాగలక్ష్మి రాణి, మంజుల,వసంత సువర్ణ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు



నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

దళితుల అభ్యున్నతికి దళిత మహిళల విద్యార్జన కోసం భాగ్యరెడ్డి వర్మ ఎనలేని కృషి చేశారని అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. సోమవారం భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. భాగ్యరెడ్డి వర్మ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. మహనీయుల జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించుకోవడం ద్వారా వారిని గౌరవించుకోవడంతో పాటు మహనీయుల స్ఫూర్తితో సమాజ హితం కోసం ముందుకు సాగేందుకు ఈ వేడుకలు దోహదపడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐ. ఏ.ఎస్.అధికారి చొల్లేటి ప్రభాకర్, జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారిణి సల్మా భాను,జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రాజ్ కుమార్,గనులు,భూగర్భ శాఖ సహాయ సంచాలకులు వెంకటేశ్వర్ రావు, కలెక్టరేట్ ఏ.ఓ . మోతీ లాల్ వివిధ శాఖల అధికారులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఉపాధికూలీలకు రోజుకు రూ.600 ఇవ్వాలి

నవతెలంగాణ-మునగాల



జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం కింద పనిచేసే వ్యవసాయ కూలీలకు సంవ త్సరానికి 200 రోజులు పని కల్పించడంతో పాటు రోజుకు రూ.600 చెల్లించాలని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు.సోమవారం .మండలంలోని ఆకుపాముల గ్రామంలో ఉపాధి హామీ కూలీల పని ప్రదేశానికి సందర్శించి ఉపాధిలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో రోజురోజుకు పని దినాలు తగ్గిపోవడం వలన వ్యవసాయ కూలీలకు చేతినిండా పని లేక ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నారని విమర్శించారు.కూలీల వలస నివారించేందుకు ఉపాధిలో పనిదినాలు పెంచాలని డిమాండ్ చేశారు.పెరిగిన ధరలతో పోలిస్తే ప్రస్తుతం వస్తున్న కూలి సరిపోవడం లేదని, అట్టికూలిని రోజుకు రూ.600 వరకు పెంచాలని కోరారు. ప్రస్తు తం పనిలో కనీస వేతనం అమలు కా దవడం లేదని కేవలం 50 నుండి 100 రూపాయలు మాత్రమే కూలి వస్తుంద ని గుర్తు చేశారు. సౌకర్యాల అమల్లో అ ధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైం దని విమర్శించారు. ఉపాధి హామీ చట్ట రక్షణకు కూలీలందరు ఐక్యంగా ఉద్య మించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమపొంగు జానయ్య,జిల్లా కమిటీ సభ్యులు ఆరే రామకృష్ణారెడ్డి, ఉపాధిహామీ మేట్లు చంద్రమ్మ, వెంకటయ్య, గోపయ్య పాల్గొన్నారు.



తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేయాలి

- రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మర్రిగూడ

తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు.సోమవారం మర్రిగూడ మండలపరిధిలోని శివన్నగూడెం, కుదబక్షపల్లి, నామాపురం పీఏసీఎస్ కొనుగోలుకేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. వరిధాన్యానికి 41 కేజీ తూకం వేస్తూ, అదనంగా 300 గ్రాములు తూకం వేసిరైతులను నట్టేటా ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పాతగోనె సంచులకు రంధ్రాలు ఉన్నాయన్న నెపంతో అదనంగా తూకం వేయడం ఏంటని ప్రశించారు.కాంటా వేసిన బస్తాలకు ట్రాన్స్‌పోర్టు చేయడానికి లారీల కొరత ఉందన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి లారీల కొరత నివారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండలకార్యదర్శి ఏర్పుల యాదయ్య, చండూరు మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ్యగౌడ్, మర్రిగూడ మండల కమిటీ సభ్యులు మైల సత్తయ్య, చాపల రవి, దాసరి మైసయ్య, చొప్పరిహనుమంతు, గుణగోని సోమయ్య, ఊరుపక్క బద్రి, ఎడ్ల లక్ష్మయ్య, పిట్టల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీకి నూకలు చెల్లు

- ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్

నవతెలంగాణ-నేరేడుచర్ల



రాష్ట్రంలో కాంగ్రెస్,బీజేపీకి నూకలు చెల్లాయని ఎంపీ బడుగు లింగయ్యయాదవ్ అన్నారు.సోమవారం నేరేడుచర్లలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.దశాబ్ది ఉత్సవాలను పండుగ వాతావరణంలో ఘనంగానిర్వహించుకోవాల న్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం తర్వాత ఎన్నోగొప్ప గొప్ప సంక్షేమపథకాలన్నింటిని ప్రతిగడపకు సీఎం కేసీఆర్ నేతృత్వంలో తీసుకెళ్లారన్నారు.వాటన్నింటిని కూడా ప్రజలకు వివరించాలన్నారు.కర్నాటకలో బీజేపీ 40శాతం కమీషన్‌తో అవినీతిమయంగా మారడంతో అక్కడి ప్రజలు ప్రత్యామ్నాయం లేకపోవడంతో గతిలేక కాంగ్రెస్ గెలిచిందన్నారు.కర్నాటకలో గెలిచిన ఆ పార్టీకి సీఎం అభ్యర్థిని ప్రకటించేందుకు ఆరు రోజులు పట్టిందని ఆరోపించారు.కాంగ్రెస్‌కు జాతీయ స్థాయిలోనే నాయకులు లేరని,బీజేపీ బీసీ వ్యతిరేక పార్టీ అని,బీసీ కులగణన చేయడానికి బీజేపీ పట్టించుకోకపోవడమే ఇందుకు నిదర్శమన్నారు.అన్ని వర్గాల ప్రజలకు సీఎం కేసీఆర్‌తోనే సరైన న్యాయం జరుగుతుందన్నారు.విదేశాల నుండి పెట్టుబడులు తీసుకురావడంలో మంత్రి కేటీఆర్ రోల్డ్ మోడల్‌గా నిలిచారని,దేశంలోనే అన్ని రంగాల్లో తెలంగాణ నెంబర్‌వన్‌గా నిలిచింద న్నారు. ధాన్యం పండించడంలో తెలంగాణ రాష్ట్రమే దేశానికి దిక్సూచిఅన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు, ఎంపీపీ లకుమల జ్యోతి,జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, మండలఅధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు,డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి,బీఆర్ఎస్ జిల్లా నాయకులు చింతకుంట సోమిరెడ్డి,చిల్లేపల్లి పీఏసీఎస్ చైర్మెన్ అనంత శ్రీనివాస్‌గౌడ్, పల్లెపంగ నాగరాజు, నందిపాటి నాగగురవయ్య తదితరులు పాల్గొన్నారు.

యువతలో క్రీడా స్ఫూర్తి కోసమే సీఎం కప్

- విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో ఆటలు అంత ముఖ్యం
- సీఎం కప్ ప్రారంభోత్సవంలో మంత్రి జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ- నల్గొండ

యువతలో క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించే లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ పేరుతో టోర్నమెంట్లు నిర్వహిస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంత కండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో సీఎం కప్ జిల్లా స్థాయి టోర్నమెంట్ ను ప్రారంభించి మాట్లాడారు.సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఒకవైపు వేయికి పైగా గురుకులాల ఏర్పాటుచేసి విద్యార్థులకు ఉన్నతమైన చదువులు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటూనే ఇంకోవైపు విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించేందుకు ప్రయత్నిస్తుం దన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ విద్యార్థులను ప్రపంచంతో పోటీ పడేలా తయారు చేస్తుందన్నారు. విద్యార్థులు ఓటమి నుంచి గెలుపుకు పునాది వేసుకోవాలని, క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు గెలుపు ఓటమిల మధ్య ఒత్తిడిలను ఎదుర్కోవడంలో తగిన నైపుణ్యాన్ని అందిస్తాయన్నారు.విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో ఆటలు అంతే ముఖ్యమని, చదువుతోపాటు ఆటల్లో కూడా రాణించేందుకు కృషి చేయాలని సూచించారు. యువకుల్లో క్రీడా స్ఫూర్తిని నింపడమే లక్ష్యం గా ప్రభుత్వం ఈ టోర్నమెంట్ లను నిర్వహిస్తుందన్నారు. తెలంగాణ లో వెయ్యికి పైగా గురుకులాలను ఏర్పాటు చేసి, విద్యార్థులకు ఉన్నతమైన చదువు అందించేలా ముఖ్యమంత్రి కృషి చేశారని తెలిపారు.తెలంగాణ విద్యార్థులు ప్రపంచం తో పోటీ పడేలా తయారు చేస్తున్నది తెలంగాణ ప్రభుత్వమని అన్నారు. విద్యార్థులు ఓటమి నుంచి గెలుపు కి పునాది వేసుకోవాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయనివిద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో ఆటలు అంతే ముఖ్యం ఉన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు లింగయ్య యాదవ్, జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నల్లగొండ, మిర్యాలగూడ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, భాస్కర్ రావు. మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి,గ్రంధాలయ చైర్మన్ మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



PUBLIC NOTICE

The General Public is hereby informed that our client M/s. Shriram Finance Limited, Ghatkesar Branch, Medchal-Malkajgiri District is dealing with financing business. In the course of business, **Smt. Deeravath Sushila, W/o. Redya Nayak, aged about 38 years, Occupation: Housewife, R/o. H.No.3-76, Fakeer tekya, Ghanapur Village and Grampa nchayat, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District,** has approached our client for trade finance and accepted to deposit her title deeds in the respect of the property **SCHEDUE OF PROPERTY:-** All that the part and parcel of House bearing No.3-76/2 (Assessment No.375), in Gramakantam, easuring an area of 144 square yards or its equivalent to 120.38 square meters, having plinth area 405 square feet with ACC Sheets, Situated at Fakeertekya, Ghanapur Village and Grampanchayat, Ghatkesar Mandal and SRO, Medchal-Malkajgiri District and bounded by:-North: Open Plot of N. Dhan Singh, South: House of D. Anil Kumar, East : House of D.Sushila, West Grampa nchayat Road, as security for the loan availed by her. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

M.VANAMA RAJU
ADVOCATE, HYDERABAD
Mobile No.9963874156

PUBLIC NOTICE

The General Public is hereby informed that our client M/s. Shriram Finance Limited, Ghatkesar Branch, Medchal-Malkajgiri District is dealing with financing business. In the course of business, **Smt. Maraboina Hyma, W/o. Naresh, aged about 29 years,Occupation: Housewife, R/o. H.No.1-34/1, Yaswanthpur Village, Jangaon Mandal and District**, has approached our client for trade finance and accepted to deposit her title deeds in the respect of the property **SCHEDUE OF PROPERTY:-** All that the part and parcel of Open Plot bearing No.90, in Survey Nos.233 and 235, admeasuring an area of 142.22 square yards or its equivalent to 118.88 square meters, Situated at Nellutla Village and Grampanchayat, Lingala Ghanapur Mandal, Jangaon District and bounded by:-North: Plot No.98, South Plot No.91, East Plot No.101, West 25" Feet Wide Road, as security for the loan availed by her. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

M.VANAMA RAJU
ADVOCATE, HYDERABAD
Mobile No.9963874156

బొడ్రాయి ప్రతిష్ఠా కార్యక్రమంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-నేరేడుచర్ల



నేరేడుచర్ల మండలం ఎల్లారం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాకార్యక్రమంలో నల్లగొండ ఎంపీ కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.తదనంతరం ముత్యాలమ్మ గుడివద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం మాట్లాడారు.ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వ్యవసాయపరంగా రైతులందరూ కూడా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.కాంగ్రెస్ ఎల్లారం గ్రామఅధ్యక్షులు లక్ష్మారెడ్డి, గజ్జి శ్రావణ్, కిరణ్, రవి, సైదులు, కాంగ్రెస్ మండలఅధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి ,నేరేడుచర్ల కౌన్సిలర్ బచ్చలకూరి ప్రకాష్, మండలనాయకులు పిచ్చిరెడ్డి, తాళ్ల సురేష్‌రెడ్డి,పాండునాయక్, జంగిలి వెంకటేశ్వర్లు,రంగారెడ్డి రాంరెడ్డి, పగిడినవీన్, నర్సిరెడ్డి,అజయ్, ప్రవీణ్, వినోద్, రవిరాజ్, సైదా నాయక్, భారీ సోమయ్య, సైబాల్,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that one **Smt. Siripangi Saritha, W/o. Sathaiah, R/o. Nulagadda kotha-pally Village of Shaligouraram Mandal** is proposing to mortgage his/her owned schedule property in faovur of Shriram Finance Ltd., Suryapet Branch towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office with-in one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Residential house bearing door No. 1-320 (Assessment No.320) to an extent of 232 Sq.yards equivalent to 193.97 Sq.Meters having RCC Plinth Area 504 Sft situated at Nulagaddakothapally Grampanchayat, Shaligouraram Mandal, Nalgonda District and bounded by :-
North : Bazar
South : House of Siripangi Ravi
East: Yallamma Gudi
West: House of Siripangi Sayamma

M.ESHWAR KUMAR
Advocate & Notary
H.No.3-1-72, MRO Office Road,
Suryapet,Cell:9848198660.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that one **Sri Tejavath Rajesh, S/o. Champla, R/o. Jagannayak Thanda Village of Chivemla Mandal** is proposing to mortgage his / her owned schedule property in faovur of Shriram Finance Ltd., Suryapet Branch towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Open Plot No. 27 (North Part) to an extent of 374.90 Sq.Yards equivalent to 313.46 Sq.Meters in Sy. No. 164 of Vallabha puram Revenue Village situated at Vallabhapuram Grampanchayat, Chivemla Mandal, Suryapet District and bounded by **North:** Land of Tejavath Manglu and Others **South:** Plot No. 27 (South Part) of Banothu Deva **East:** 20 Feet Road **West:** Land of Tejavath Linga and Champla

M.ESHWAR KUMAR
Advocate & Notary
H.No.3-1-72, MRO Office Road,
Suryapet,Cell:9848198660.

సూరారం ఉప్పల చెరువుల రైతులకు న్యాయం చేయాలని వినతి



భువనగిరిరూరల్ :రామన్నపేట మండలం సూరారం గ్రామానికి చెందిన ఉప్పల చెరువు నేటిలో వ్యవసాయ పట్టా భూములు మునిగిపోయిన రైతులకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వాళ్ళ మాట్లాడుతూ రామన్నపేట మండలం సూరారం గ్రామ పరిధిలోని ఉప్పలచెరువులో భూములు 110 ఎకరాలు ఉందని అందులో 70 ఎకరాలు 50 మంది రైతులని అన్నారు. చెరువు ఆనకట్ట ఎత్తు పెంచినప్పుడు , భూములు నష్టపోయిన వారికి చేపల పెంపకానికి అనుమతి ఇచ్చారని తెలిపారు. రాజీవ్ రైతు సంఘం పేరుతో చేపల పెంపకం చేపడుతున్నట్లు తెలిపారు. 2019 సంవత్సరం 2020లో చేపల పెంపకం చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లా డిఎఫ్ఓ మీకు అవకాశం లేదని ఆదేశాలు జారీ చేయడం వలన జీవనోపాధి కోల్పోతున్నట్లు తెలిపారు. తిరిగి వెంటనే ఉప్పల చెరువును రాజీవ్ రైతు సంఘం ఇప్పించాలని కోరారు. చెరువులో చేపల పెంపకానికి మేము అర్హులం కానట్లయితే నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో రాజీవ్ రైతు సంఘం అధ్యక్షులు మర్రి లింగయ్య, ఉపాధ్యక్షులు హనుమంతు, ప్రధాన కార్యదర్శి బక్కయ్య, సంయుక్త కార్యదర్శి నర్సిరెడ్డి, కార్యనిర్వాహ కార్యదర్శి దేవి రెడ్డి, కోశాధికారి నరసింహ, సభ్యులు సత్యమా, నారాయణ ఉన్నారు..

నివాళులర్పించిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట: మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ మోకాళ్ల రాజేందర్ ఆదివారం రాత్రి మృతి చెందడంతో సోమవారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య రాజేందర్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.15వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఉదయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, పట్టణ అధ్యక్షులు పోతరాజు సాయికుమార్, కార్యదర్శి జాడ సంతోష్ కుమార్, నాయకులు పున్న జగన్మోహన్, రామిని రమేష్, తదితరులు ఉన్నారు.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that one **Smt. Burgula Kalpana, W/o. Somaiah, R/o. Reddygudem Village of Maddirala Mandal** is proposing to mortgage his / her owned schedule property in faovur of Shriram Finance Ltd., Suryapet Branch towards collateral secur ity for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Residential house bearing door No. 4-39 (Assessment No.466) to an extent of 43 Sq.yards equivalent to 35.95 Sq.Meters having RCC Plinth Area 231 Sft situated at Reddygudem Grampanchayat, Maddirala Mandal, Suryapet District and bounded by
North: 20 Feet Road
South: House of Biyilla Kamalamma
East : House of Biyilla Kamalamma
West : 20 Feet Road

M.ESHWAR KUMAR
Advocate & Notary
H.No.3-1-72, MRO Office Road,
Suryapet,Cell:9848198660.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that one **Smt. Banothu Laxmi, W/o. Shanker, R/o. Ramoji Thanda Village of Athmakur (S) Mandal** is proposing to mortgage his/her owned sche dule property in faovur of Shriram Finance Ltd., Suryapet Branch towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Residential house bearing door No. 3-44 (Assessment No.44) to an extent of 354 Sq.yards equivalent to 295.99 Sq.Meters having RCC Plinth Area 336 Sft and ACC Plinth Area 216 Sft situated at Ramoji Thanda Grampanchayat, Athmakur (S) Mandal, Suryapet District and bounded by:-
North: 12 Feet Road
South: House of Banothu Hari
East : House of Banothu Srinu
West : House of Banothu Redya

M.ESHWAR KUMAR
Advocate & Notary
H.No.3-1-72, MRO Office Road,
Suryapet,Cell:9848198660.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that one **Sri Bandaru Jitender, S/o. Yadaiah, R/o. Choullaramaram Village of Addaguduru Mandal** is proposing to mortgage his/her owned schedule property in faovur of Shriram Finance Ltd., Suryapet Branch towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Residential house bearing door No. 6-110 (Assessment No.864) to an extent of 51.33 Sq.yards equivalent to 42.92 Sq.Meters having RCC Plinth Area 462 Sft situated at Arvapally Grampanchayat, Jajireddygudem Mandal, Suryapet District and bounded by :-
North: Suryapet to Jangaon Road
South: Vacant place of Lingampally Jagannadhaiah and Pulicharla Sriramulu
East : House of Plicharla Sriramulu
West : House of Davula Maneesha

M.ESHWAR KUMAR
Advocate & Notary
H.No.3-1-72, MRO Office Road,
Suryapet,Cell:9848198660.

PUBLIC NOTICE

Alt the public in general are hereby informed that one Sri Bantu Nikhil, Sio. Beerappa, R/o. Shaligouraram Village and Mandal is proposing to mortgage his / her owned schedule property in faovur of SHRIRAM FINANCE LTD., NAKREKAL towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Agriculture Land to an extent of v Ac.O-0125 guntas Sy. No in Syo 815. , 9N/Aa/ig2oonfdaShDailsigtroiuctraraanm d Revenue Village situated at Shaligouraram Village and Mandal, bounded by :-
North : Road
South : Bata
East : Land of Cheemala Shankar
West : Land of Cheemala Lingaiah

M. ESHWAR KUMAR,
Advocate, (B. Com, LLB)
Cell No. 98481-98660.

PUBLIC NOTICE

PUBLIC NOTICE

All the public in general are hereby informed that one Sri Putta Sathish, S/o. Venkataiah, R/o. Dilsukhn Nagar, Saroor Nagar, K.V. Ranga Reddy District is pro-posing to mortgage his / her owned schedule property in faovur of SHRIRAM FINANCE LTD., NAKREKAL towards col-lateral security for obtaining loan. If any-body has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated docu-ments in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Residential house bearing door No. 2-44 (Assessment No. 151) to an extent of 305 Sq.Yards equivalent to 255.01 Sq.Meters having ACC Plinth Area 336 Sft situated at Bandapalem Grampanchayat, Bandapalem Village of Kethepally Mandal, Nalgonda District and bounded by :-
North : House of Bontha Ayilaiah
South : S.C. Community Hall
East : Road
West : Road

M. ESHWAR KUMAR,
Advocate, (B. Com, LLB)
Cell No. 98481-98660.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that one Smt. Ajmeera Sharada, W/o. Bhadru, R/o. Krishna Thanda Village of Mattampally Mandal is propos-ing to mortgage his / her owned schedule property in favour of Shriram Finance Ltd., Huzurnagar Branch towards collat-eral security for obtaining loan. If any-body has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated docu-ments in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Residential house bearing door No. 1-175 (Assessment No. 175) to an extent of 222 Sq.Yards having RCC Plinth Area 520 Sft situated at Krishna Thanda Grampanchayat, Mattampally Mandal, Suryapet District and bounded by :-
North : Grampanchayat C.C. Road
South : House of Bhukya Sujatha
East : House of Ajmeera Sevya
West : House of Bhukya Jeram

M. ESHWAR KUMAR,
Advocate, (B. Com, LLB)
Cell No. 98481-98660.

విత్తన దుకాణాలు తనిఖీ చేసిన అధికారులు



మర్రిగూడ:మండలపరిధిలోని పలు విత్తనాల దుకాణాలను సోమవారం స్టేట్ టాస్క్‌ఫోర్స్ టీం హెడ్ ఏడీఏ ఇందుమతి ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.అన్ని పత్తి విత్తనాల దుకాణాలలో రికార్డులను పరిశీలించి అదేచోట హెచ్‌టీ కాటన్ టెస్ట్ నిర్వహించి నాణ్యమైనవిగా గుర్తించారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.నకిలీవిత్తనాలు అమ్మితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.వీరి వెంట మునుగోడు ఏడీఏ ఎల్లయ్య, టాస్క్‌ఫోర్స్ సీఐ నాగరాజు, సీడ్ సర్టిఫికేషన్ ఆఫీసర్ సౌమ్య, మర్రిగూడ ఏఓ ఆవుల స్పందన, తదితరులు ఉన్నారు.

నూతన దంపతులను ఆశీర్వదించిన జెడ్పీటీసీ

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని పాల్తితండా మాజీ సర్పంచ్ పాల్తి శ్రీను యొక్క తమ్ముడు బాబురావు-కవిత రిసెప్షన్ కు సోమవారం జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పీఏసీఎస్‌చైర్మెన్ గుంటుక వెంకట్‌రెడ్డి, అధ్యక్షులు జటావత్ రవినాయక్, భారత రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గజ్జెలలింగారెడ్డి, సత్యనారాయణరెడ్డి, శ్రీకర్‌నాయక్, రమావత్ రవినాయక్, సర్పంచ్ బాలవర్ధిరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు పాల్తిశంకర్, చీనానాయక్ తదితరులు ఉన్నారు.

కలుషితం లేని నీరందించాలి



●మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-దామరచర్ల

మండలంలోని కృష్ణ పట్టి ప్రాంతాత గ్రామాల ప్రజలకు కలుషితం లేని తాగునీటిని అందించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు.మండలంలోని వాడపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం ఎదుట గ్రామస్తులతో కలిసి సోమవారం నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలోని ప్రజలకు ఆకుపచ్చని కలుషితమైన నీరు సరఫరా అవుతున్నట్లు చెప్పారు.టెయిల్‌పాండు స్టోరేజీవాటర్, మూసీనది నుండి వచ్చే వాటర్ ఒక దగ్గర స్టోరేజీ కావడం వల్ల వాడపల్లి ప్రాంతంలో నీరంతా ఆకుపచ్చ రంగులోకి మారిందన్నారు.ఆ నీళ్లను కృష్ణపట్టెలోని వాడపల్లి, గణేష్‌పహాడ్, ఇరికిగూడెం ప్రాంత ప్రజలకు శుద్ధి చేయకుండానే నేరుగా ట్యాంకులకు పంపి అక్కడి నుండి ప్రజలకు అందిస్తున్నారని విమర్శించారు.ఈ నీటిని తాగి ప్రజలు అనారోగ్యం పాలైయ్యే ప్రమాదం ఉన్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయమై కలెక్టర్, మిషన్ భగీరథ డీఈ,ఆర్‌డబ్ల్యూఎస్ డీఈలతో ఫోన్‌లో ఇక్కడి పరిస్థితులను వారికి వివరించారు.అధికారులు స్పందించి వెంటనే శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, మండల కార్యదర్శి వినోద్‌నాయక్, సీనియర్ నాయకులు ఖాజామోయినుద్దీన్, పిచ్చయ్య, శ్రావణ్, లక్ష్మయ్యసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అర కోర వేతనాలతో శ్రమ దోపిడీ

● కనీస వేతనం వెంటనే అమలు చేయాలి

●టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు రాజశేఖర్ రెడ్డి, నాగమణి

నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన నేటికీ అమలు చేయడం లేదని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు ఎం. రాజశేఖర్ రెడ్డి, జి.నాగమణిలు విమర్శించారు.కేజీబీవీ , యూఆర్ఎస్ లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆ సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.అనాథ, వెనకబడిన బాలికలకు విద్యను అందించడం కోసం 2013లో ఏర్పాటు చేసిన కస్తూరిబా బాలిక విద్యాలయాలు, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది కి సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా అరకోర వేతనాలను చెల్లిస్తూ శ్రమదోపిడి చేస్తున్నారని ఆరోపించారు. గతంలో ఇచ్చిన బేసిక్ పే ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆరోగ్యపరమైన ఇబ్బందులు వస్తే మిగతా ఉద్యోగులకు మెడికల్ రియంబర్స్మెంట్, హెల్త్ కార్డులు ఉన్నాయని కానీ కేజీబీవి, యుఆర్ఎస్ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు, సిబ్బందికి ఎలాంటి సదుపాయం లేదని ఆవేదన చెందారు. వారికి హెల్త్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావుకు వినతిపత్రం అందజేశారు.

యూటీఎఫ్ నల్లగొండ జిల్లా కేజీబీవీ నూతన సబ్ కమిటీ

యూటీఎఫ్ నల్లగొండ జిల్లాకేజీబీవీ నూతన సబ్ కమిటీని ఎన్నుకున్నారు.నల్లగొండ జిల్లా కన్వీనర్ గా రమావత్ సుశీల, కో కన్వీనర్స్ గా జె. కల్పన, ఎం. శంకరమ్మ, లక్ష్మీ కాంతమ్మ, బి. ప్రభాకర్,పార్వతిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశం, జిల్లా ఉపాధ్యక్షురాలు బి.అరుణ, కోశాధికారి ఎన్. శేఖర్ రెడ్డి జిల్లా కార్యదర్శి గేర నరసింహ, నలపరాజు వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు వై. సైదులు, పగిడిపాటి నరసింహ, రాకేష్, పి. సైదులు, రవీందర్, కేజీబీవీ ఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



చీకట్లో కాదు..పగటిపూట వెళితే పనులు కనిపిస్తాయి

●ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ



ప్రాజెక్టుల సందర్శన చీకట్లో కాదు ....పగటిపూట వెళ్లితే జరిగిన పనులు కనిపిస్తాయని దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు .కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్ర నాథ్ పాండే ఆదివారం రాత్రి నియోజకవర్గంలోని చందంపేట మండలం నక్కలగండి రిజర్వాయర్ పనులను పరిశీలించారన్నారు.ఈ ప్రాంత ప్రాజెక్టులపై అవగాహన లేకుండా ముఖ్యమంత్రి కేసీఆర్‌పై అవస్తవాలు మాట్లాడడం నియోజకవర్గ ప్రజలను, ప్రజా ప్రతినిధులను, అవమానపరచడ మేనన్నారు.కట్టమీద కుర్చీ వేసుకుని ప్రాజెక్టులు పూర్తి చేస్తామని ఎన్నికల ప్రచారంలో కేసీఆర్ ఇచ్చిన మాట వాస్తవమేనని, ఆ కుర్చీ మాకిచ్చి మాచేత ప్రాజెక్టులను పూర్తి చేయిస్తున్న మహానాయకుడు కేసీఆర్ అన్నారు. నియోజకవర్గంలో నిర్మిస్తున్న ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తయ్యాయని, బీజేపీ నాయకులు కళ్ళుండి చూడలేని కబోదిలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. నియోజక వర్గంలోని సింగరాజుపల్లి, గొట్టిముక్కల,కిష్టరాయినిపల్లి, నక్కలగండి ప్రాజెక్టు, ఎస్-ఎల్‌బీసీ టన్నెల్, తదితర ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. దేవరకొండ నియోజకవర్గం వెనకబడిన ప్రాంతమని హేళన చేయడం కాదు ...ఒకప్పుడు వెనకబడిన ప్రాంతమైన ప్రస్తుతం అన్నింట్లో ముందుందన్నారు.నియోజకవర్గంలో రూ.600 కోట్లతో ఐదు లిఫ్టులతో 40 వేల ఎకరాలకు సాగునీరందించే పనులు జోరుగా సాగుతున్నాయని చెప్పారు.గత ఎన్నికలలో డిపాజిట్ కోల్పోయిన బీజేపీ రానున్న ఎన్నికలలో ఎలా అధికారంలోకి వస్తారని ఆయన ప్రశ్నించారు.జాతీయ పార్టీ హోదా ఉండి ఈ ప్రాంతంపై అవగాహన లేకుండా మాట్లాడడం మంత్రికి తగదన్నారు.దేశంలో అధికారం ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏం చేశారని ప్రశ్నించారు. దమ్ముంటే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయహోదా కల్పించి, నిధులు మంజూరు చేసి మాట్లాడాలన్నారు.ఇంతవరకు కృష్ణా జలాలలో తెలంగాణ వాటా తేల్చలేకపోయారని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజలకు తాగు,సాగునీటిని అందించే బాధ్యత మీకు లేదా అని ప్రశ్నించారు.కేసీఆర్ అవినీతికి పాల్పడితే దేశంలో అధికారంలో ఉన్న మీరు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. కర్నాటకలో ఫలితమే ఎవరు అవినీతికి పాల్పడింది తేలిపోయిందన్నారు.ఈ సమావేశంలో నేరేడుగొమ్ము జెడ్పీటీసీ బాలునాయక్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ రెహత్‌అలీ, వైస్‌ఎంపీపీ చింతపల్లి సుభాష్, నాయకులు టీవీఎన్‌రెడ్డి,ముత్యాల సర్వయ్య, రాజినేని వెంకటేశ్వరరావు, వి.విద్యాసాగర్‌రావు,వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ,బైరెడ్డి కొండల్‌రెడ్డి, పొన్నబోయిన సైదులు, ఆరెకంటి రాములు, ప్రదీప్, ఇలియాస్,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో ఫంక్షన్‌హాల్ నిర్మాణం

● కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి ఫంక్షన్ హాల్ కోరల్లోకి మారబోతున్న వైనం

●అధికారులను తప్పుదోవ పట్టించేందుకు కొత్త ఎత్తు

●అనుమతి పశువుల కొట్టముకు .. నిర్మాణమేమో ఫంక్షన్ హాల్

●నిర్మాణం వైపు అధికారులు కన్నెత్తి చూడకపోవడంలో అంతర్యం ఏమిటో..?

●ఫంక్షన్ హాల్ నిర్మాణం పూర్తవుతున్న పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ- మునుగోడు



ప్రభుత్వ భూములను కొనడం , అమ్మడం నేరమని తెలిసినప్పటికీ కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి పక్క ప్లాన్ ప్రకారం తో ఫంక్షన్ హాల్ పాలు అవుతున్నది . అది ఎక్కడ ఎలా అని ఆశ్చర్యపోతున్నారా ..? అయితే వివరాల్లోకి వెళ్లాల్సిందే మునుగోడు మండల కేంద్రంలోని చండూర్ రోడ్ లో గల ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 78 లో మండల కేంద్రానికి చెందిన కొంతమంది రైతులకు ప్రభుత్వ వ్యవసాయ భూమి ఉంది ఆ భూమికి సమీపంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఉండగా ఆ పాఠశాల విద్యార్థులకు అవసరమైన క్రీడా మైదానం లేకపోవడంతో పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిని కస్తూర్బా పాఠశాలకు ఎకరం భూమిని కేటాయించారు. తమ భూమి కూడా పోతుందేమోనన్న భయంతో అదే సర్వే నెంబర్ లో క్రీడా మైదానంకు కేటాయించిన భూమి పక్క రైతులు తమకు ఉన్న భూమిని అమ్మేందుకు సిద్ధపడ్డారు. అదే అదునుగా భావించి కొంత మంది అక్రమార్కులు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అసైన్డ్ భూమి అని తెలిసి కూడా భూములను కొన్నారు. అక్రమ నిర్మాణాలను చేపట్టేందుకు పర్మిషన్ల కోసం ఎలాగైనా ప్రభుత్వ భూమికి నాలా కన్వర్షన్ కాదని అధికారులను సైతం పక్క తోవ పట్టించేందుకు కొత్త ఎత్తులు వేస్తున్నారు. మండల కేంద్రంలోని చండూర్ రోడ్ లో గల కస్తూర్బా పాఠశాల పక్కన 78 వ సర్వే నంబర్ లో పశువుల కొట్టం నిర్మాణం కోసం పర్మిషన్లు తీసుకొని ఫంక్షన్ హాల్ నిర్మాణం చేసేందుకు ప్రయత్నించినప్పటికీ అధికారులు అనుమతులు ఇవ్వనప్పటికీ అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న అడ్డుకోకుండా అధికారులు అటుపక్క కన్నెత్తి చూడకపోవడంతో పలు అనుమానాలకు తావు కల్పిస్తున్నవి . ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కోట్ల విలువచేసే ప్రభుత్వ భూమిని ఫంక్షన్ హాల్ కు కోరల్లోకి వెళ్లేందుకు ముస్తాబవుతున్న ప్రభుత్వ భూమిని రక్షించాలని మండలంలోని ప్రజలు , ప్రజా ప్రతినిధులు ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

ప్రభుత్వ నిబంధనలు గాలికి .. ఫంక్షన్ హాల్ నిర్మాణం పనులు చివరికి

చర్యలు ఉండవు .. ఫంక్షన్ హాల్ పనులు ఆగవ్..

ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా ఓ ఫంక్షన్ హాల్ నిర్వాహకుడు నిబంధనాలను గాలికి వదిలేసి ఫంక్షన్ హాల్ నిర్మాణం చేస్తున్న వైనం సాధారణంగా వ్యవసాయ భూమి లో ఫంక్షన్ హాల్ , పెట్రోల్ బంక్ , కాటన్ మిల్ , రైస్ మిల్ , ఆయిల్ మిల్ , ఫ్లాట్స్ తో పాటు ఇతర ప్రైవేట్ అవసరాల కోసం ఉపయోగించుకునేందుకు ముందుగా వ్యవసాయ భూమిని నాలా కన్వర్షన్ చేయించుకునేందుకు రెవిన్యూ అధికారులకు మీ సేవలో నాలా కన్వర్షన్ రుసువు చెల్లించి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది . దరఖాస్తు చేసుకున్న భూమిని రెవెన్యూ అధికారులు ఆ భూమి అక్రమమా సక్రమమా అని దరఖాస్తులను పరిశీలించిన అనంతరం తాసిల్దార్ , ఆర్డీఓ స్థలమును పరిశీలించిన అనంతరం నాలా కన్వర్షన్ కు అనుమతి ఇస్తారు కానీ , ప్రభుత్వ భూమి లో నాలా కన్వర్షన్ కు అనుమతి ఇచ్చినది ఎట్లా ..? అనుమతి ఇవ్వకపోతే అడ్డదారిన అక్రమ నిర్మాణం చేపడుతుంటే చర్యలు తీసుకోపోవడంలో ఆంతర్యం ఏమిటోనని గుసగుసలు వినిపిస్తున్నాయి . పెద్ద మొత్తంలో చేతులు తడిపేరనే విమర్శలు వినిపిస్తున్నాయి .

వివరణకు స్పందించని తహసీల్దార్

మండల కేంద్రంలోని సర్వే నంబర్ 78లో గల ప్రభుత్వ భూమి లో ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపడుతున్న విషయంపై వివరణ కోరెందుకు సోమవారం నవతెలంగాణ తాసిల్దార్ కార్యాలయం కు వెళ్ళగా తాసిల్దార్ కృష్ణారెడ్డి అందుబాటులో లేకపోవడంతో ఫోన్ ద్వారా వివరణ కోరెందుకు పలుమార్లు ప్రయత్నించగా తహసీల్దార్ స్పందించలేదు ..

ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టేందుకు ఎలాంటి అనుమతి ఇవ్వలేదు

పేరు: నేలపట్ల నరేష్ డిప్యూటీ తహసీల్దార్ మునుగోడు

మండల కేంద్రంలోని చండూర్ రోడ్ లో గల సర్వేనెంబర్ 78 లో నిర్మాణం చేపడుతున్న ఫంక్షన్ హాల్ కు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. ప్రభుత్వ భూమిలో ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టడం చట్టరీత్యా నేరం . ప్రభుత్వ భూమిలో నిబంధనలకు విరుద్ధం. ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపడుతున్న వారిపై రెవెన్యూ శాఖ పరమైన చర్యలు తీసుకుంటాం..

దళిత వైతాళికుడు భాగ్యరెడ్డి వర్మ



● ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి

నవతెలంగాణ - నార్కట్‌పల్లి

దళిత వైతాళికుడు భాగ్యరెడ్డి వర్మ అని ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి . పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం భాగ్యరెడ్డి వర్మ 135 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1939 సంవత్సరంలో నాడు జరుగుతున్న అంటరానితనం మహిళల పట్ల వివక్షను చూసి చలించిపోయి ఆది ఆంధ్ర సభ స్థాపించారని పేర్కొన్నారు. గొప్ప సంఘసంస్కర్తగా హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారు అని చెప్పారు .ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె గొని యాదగిరి గౌడ్ మండల పరిషత్ పంచాయతీ అధికారి సత్యనారాయణ , స్థానిక సర్పంచ్ దూ దిమెట్ల స్రవంతివెంకటేశ్వర్లు కార్యాలయ పర్యవేక్షకులు కోమటి ప్రదీప్ కుమార్, స్థానిక పంచాయతీ అధికారి సుబాన్ ఉ ద్దీన్, బిఆర్ఎస్ నాయకులు దుబ్బాక శ్రీధర్. మేకల కరుణాకర్ రెడ్డి,, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో మార్పు అవసరం

●కుటుంబ పాలనను గద్దె దించాలి

●కేంద్ర మంత్రి మహేంద్రనాథ్ పాండే

నవతెలంగాణ-మిర్యాలగూడ



నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో తెచ్చుకున్న తెలంగాణలో అందులో ఏ ఒక్కటి అమలుకు నోచుకోలేదని అలాంటి తెలంగాణలో ప్రభుత్వాన్ని గతించి మార్పు తేవాల్సిన అవసరం ఉందని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ మహేంద్రనాథ్‌పాండే చెప్పారు.సోమవారం స్థానిక విగ్నేశ్వర ఎస్టేట్‌లో నల్గొండ పార్లమెంటరీ ప్రవాస యోజన కీ ఓటర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.అబద్దాలుచెప్పడం, మోసం చేసే అలవాటు కేసీఆర్ ఉందని ఆరోపించారు.ఇచ్చిన హామీలు ఒకటి కూడా అమలు చేయడం లేదని, ఎన్నికలు పూర్తయ్యాక ఆ హామీలు మర్చిపోయే ఏకైక నాయకుడు కేసీఆర్ అన్నారు. తెలంగాణలో కుటుంబ పాలన సాగుతుందని, కాంగ్రెస్ కూడా కుటుంబ పాలన చేస్తుందని, అలాంటి కుటుంబ పాలనను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ,బీజేపీ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి,పార్లమెంటు కన్వీనర్ బండారు ప్రసాద్, కర్నాటి ప్రభాకర్, నియోజకవర్గ కన్వీనర్ రతన్‌సింగ్‌నాయక్, సినీనటి కవిత, సాధినేని శ్రీనివాసరావు, దుర్గారావు, రేపాల పురుషోత్తంరెడ్డి, అశోక్‌రెడ్డి, దొండపాడు వెంకట్‌రెడ్డి, బంటు సైదులు,సీతారాంరెడ్డి, బంటుగిరి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

●రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ శ్రీశైలం

నవతెలంగాణ - చండూర్

వరి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ శ్రీశైలం అన్నారు. సోమవారం చండూరు మండల పరిధిలోనికొండాపురం గ్రామంలో పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత గోనె సంచులకు రంధ్రాలు ఉన్నాయని పేరుతో అదనంగా తూకం వేస్తున్నారనిఆయన అన్నారు.కొన్ని కొనుగోలు కేంద్రాలలో లారీల కొరత తీవ్రంగా ఉందని, ఆ సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, రంగు మారిన, మొలకెత్తిన వరి ధాన్యాన్ని కూడా మద్దతు ధరకే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) చండూరు మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్, మునుగోడు మండల సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు,రైతులుఈరటి పెంటయ్య,కడారి అంతయ్య, ఇరిగి శ్రీశైలం, బిక్షమయ్య, రాజుతదితరులు పాల్గొన్నారు.

మునుగోడు:రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తెచ్చి రోజులు గడుస్తున్నప్పటికీ కొనుగోలు చేయకుండా ఇబ్బంది పెట్టడం సరైనది కాదని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండా శ్రీశైలం మండిపడ్డారు. సోమవారం మండలంలోని కొంపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వ బాధ్యత వహించి మద్దతు ధరతో కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు . రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యాన్ని తేమ , తాలు పేరుతో కొనుగోలు చేయకుండా రోజుల తరబడి రైతులను రాశుల వద్ద పడి కాపులు కాపిస్తున్నారని మండిపడ్డారు . కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చిన ధాన్యం వర్షానికి తడిచిన ధాన్యాన్ని తాలు , తేమ షరతులను విధించి రైతులను ఇబ్బందులకు గురి చేస్తే రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి మిరియాల భరత్ , సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు , మండల నాయకులు యసరాని శ్రీను , సాగర్ల మల్లేష్ , పగడాల కాంతయ్య , వడ్లమూడి హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.



'ఎమ్మెల్యే గాదరి కిషోర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి'

నవతెలంగాణ- నల్లగొండరూరల్



దళిత బంధు విషయంపై మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ నాయకులను కొడుకులంటూ అవమానపరిచిన తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ తక్షణమే మాదిగలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని సంఘం జిల్లా సీనియర్ నాయకులు బకరం శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు.సోమవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో జగ్జీవన్ రామ్ విగ్రహం ఎదుట నిరసన ధర్నా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ తుంగతుర్తిలో ప్రజలు విశ్వాసం కోల్పోయి అసహనంతో ఉన్న కిషోర్ ప్రజల కోసం పోరాడుతున్న నాయకులను అవమాన పరుస్తున్నడన్నారు.అవినీతికి అక్రమాలకు, ఇసుక దందాకు చిల్లర రాజకీయాలకు రాష్ట్రంలో కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తున్నాడన్నారు..కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులుఆదిముల్ల శంకర్ మాట్లాడుతూముఖ్యమంత్రి కేసీఆర్ తక్షణమే స్పందించి గాదరి కిషోర్ ను భారత రాష్ట్ర సమితి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు బొజ్జ దేవయ్య, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కురుపాటి కమలమ్మ, కందుల మోహన్, ముత్యాల శంకర్ రెడ్డి, ఇరుగు లక్ష్మయ్య, దుబ్బ సత్యనారాయణ, మాసారం వెంకన్న, తోరకోప్పుల రాజు, బొజ్జ నాగరాజు, బొజ్జ కృష్ణయ్య, ప్రభాకర్, గురుజ వెంకన్న, కృష్ణయ్య, అర్జున్, బొజ్జ నవీన్, ఏడుకొండలు, కత్తుల సందీప్, తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
3
మంగళవారం 23 మే 2023



క్రీడాకారులు జిల్లాస్థాయిలో రాణించాలి

నవతెలంగాణ-చింతలపాలెం

సీఎం కప్ టోర్నమెంట్‌లో క్రీడాకారులు జిల్లా స్థాయిలో రాణించాలని ఎంపీడీఓ జోగు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా మండలస్థాయిలో గెలుపొందిన టీములకు జిల్లాస్థాయిలో పాల్గొనుటకు సోమవారం మండల పరిషత్ కార్యాలయం నుండి బయల్దేరిన వాహనాలకు జెండాఊపి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామ పంచాయతీ కార్యదర్శులు, క్రీడా కారులు పాల్గొన్నారు.



యర్రవరం దేవాలయ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని యర్రవరం గ్రామంలోని బాల ఉగ్రనర్సింహస్వామి దేవాలయంలో పాత కమిటీతోపాటు కొత్త కమిటీని కూడాసర్పంచ్ వీరేపల్లి సుబ్బారావు, మాజీ సర్పంచ్ భాషబాయిన భాస్కరరావు ఆధ్వర్యంలో ఏకగ్రీ వంగా ఆదివారం ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కమిటీలో సుమారు పాతకొత్త కలిపి 65 మంది సభ్యులతో ఎన్నిక నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయచైర్మెన్ నలజాల జగన్నాథం ఆధ్వర్యంలో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, నాయకులు పాల్గొన్నారు.



ప్రభుత్వాస్పత్రిలో వంద పడకలు అయ్యేన...?

- మెయిల్ వార్డ్ సరిపోక ఇబ్బందులు పడుతున్న బాధితులు
- విద్యుత్ సరఫరా సరిగా లేక ఇబ్బందులు

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రభుత్వాస్పత్రిలో వంద పడకల కల నెరవేరేనా అని పట్టణ వాసులు, నియోజకవర్గ ప్రజలు ఎదురు చూస్తున్నారు.ప్రజాప్రతినిధులు ఎన్నికల సమయంలో వంద పడకలు చేస్తామని హామీలు ఇచ్చి నెరవేర్చడం లో విఫలం అయ్యారని నియోజకవర్గం ప్రజలు చర్చించుకుంటున్నారు. నిత్యం 65 నెంబర్ జాతీయ రహదారిపై ఎక్కడో ఓ మూల ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి.ప్రమాదంలో గాయపడిన వ్యక్తులకు వైద్యమందకా జిల్లా ఆస్పత్రులకు తరలించే క్రమంలో అనేకమంది మృత్యువాత పడుతున్నారు. అదేవిధంగా బాలింతలు కూడా అనేకమంది 108 ద్వారా జిల్లా ఆస్పత్రులకు తరలించే క్రమంలో అంబులెన్స్‌లోనే ప్రసవాలు కూడా జరిగాయి.అయినా ప్రస్తుతం ఉన్న 30 పడకల ఆస్పత్రిని 15 పడకల ఆస్పత్రికి తగ్గట్టుగా సిబ్బంది ఉండే విధంగా ఏర్పాటు చేశారు.డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని, విద్యుత్ సౌకర్యం సరిగా లేకపోవడం విద్యుత్ ట్రిప్ అవుతుందని దీంతో డయాలసిస్, స్కానింగ్‌ల కోసం వచ్చిన బాధితులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. స్త్రీల వార్డులో బాలింతలు అప్పుడే పుట్టిన చిన్న పిల్లలు ఉక్కపోత తాళలేక ఇంటి వద్ద నుండి కూలర్లు తెచ్చుకుని ఏర్పాటు చేసుకుంటున్నారు.ప్రభుత్వాస్పత్రిలో మెయిల్ వార్డు సరిపోక వరండాలో ఫ్యాన్లు ఏర్పాటు చేసి మరి వైద్యులు వైద్యం చేస్తున్నారు.ఆస్పత్రిలో మధ్యలో మరుగుదొడ్లు ఉండడం వలన దుర్వాసన వెదజల్లుతున్నాయని, స్కానింగ్ కోసం వెళ్లేటప్పుడు ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి దాపరించిందని రోగులు వారి బంధువులు తెలుపుతున్నారు.చుట్టుపక్కల అన్ని నియోజకవర్గాలలో వంద పడకల ఆస్పత్రులు వెలుస్తున్నాయని కోదాడకు వంద పడకల ఆస్పత్రి ఎందుకు రావడం లేదని ప్రశ్నిస్తున్నారు? .వంద పడకల ఆస్పత్రి అయితే అనేకమంది ప్రాణాలు నిలబడతాయని, 24 గంటలు వైద్య సదుపాయాలు ఉంటాయని వైద్యులు తెలుపుతున్నారు. అనేక మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వాస్పత్రిని 100 పడకలుగా మార్పు తీసుకురావాలని పట్టణ వాసులు కోరుకుంటున్నారు....



100 పడకల ఆస్పత్రిగా మార్చాలి

సీహెచ్ గోపాలకృష్ణ-కోదాడ



పట్టణంలోని ప్రభుత్వాస్పత్రి వందపడకల ఆస్పత్రిగా మార్చాలి.నిత్యం 65 నెంబర్ జాతీయరహదారిపై ప్రమాదాలు జరుగు తూనే ఉన్నాయి.వారి ప్రాణాలు కాపాడడం కోసం అయినా వంద పడకల ఆస్పత్రిగా మార్చాలి. ముందు పడకల ఆస్పత్రి అయితే 24 గంటల వైద్యం అందడం వలన అనేకమంది ప్రాణాలు నిలబెట్టవచ్చు.

దళిత వైతాళికుడు భాగ్యరెడ్డి వర్మ

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

దళితుల అభ్యున్నతికి ఎనలేని సేవలు అందించిన మహనీయులు ఎం.భాగ్యరెడ్డి వర్మ అని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ యస్. వెంకట్రావు అధ్యక్షతన నిర్వహించిన భాగ్యరెడ్డి వర్మ 135 జయంతి వేడుకల్లో మంత్రి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ దళితుల పట్ల జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతూ ఆది హిందు ఉద్యమాన్ని ప్రారంభించారని తెలిపారు.దళితుల విద్యాబుద్ధులు నేర్పడం అలాగే వారిలో చైతన్యం తేవడం కోసం జగన్ మిత్రమండలిని 1906లో స్థాపించి మండలి ద్వారా ఎనలేని సేవలందించారన్నారు.ఆర్య సమాజానికి,వారి అభ్యున్నతికి ఎనలేని సేవలందించడం వల్ల వర్మ బిరుదు పొందారని గుర్తు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం దళితుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ఆదిశగా జిల్లాలో అభివృద్ధి సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పాటిల్ హేమంతకేశవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పి.అన్నపూర్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ పుట్ట కిషోర్, జెడ్పీటీసీ జీడిభిక్షం, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





మండారి ప్రభాకర్ ఉద్యమ త్యాగం వెలకట్టలేనిది

- బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి పర్వతాలు

నవతెలంగాణ-అర్వపల్లి

మండారి ప్రభాకర్ చేసిన ఉద్యమ పోరాటం వెలకట్టలేనిదని బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.పర్వతాలు అన్నారు.ప్రభాకర్ నాల్గో వర్ధంతి సందర్భంగా మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ప్రభాకర్ స్థూపానికి కుటుంబసభ్యులతో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభాకర్ సూర్యాపేట జిల్లాలో జరిగిన అనేక అస్థిత్వ ఉద్యమాలకు తలమానికంగా నిలబడ్డారన్నారు.బాల్యం నుండి అభ్యుదయ సమాజం కోసం పాటుపడ్డారన్నారు.మలిదశ తెలంగాణ ఉద్యమం నుండి తెలంగాణ ఏర్పాటు క్రమంలో తన ఆశయాలు నెరవేరుతాయని ఆశించారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ జిల్లా చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్,బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు గాజుల శ్రీనివాస్,సీపీఐఎంఎల్ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్,సిపిఐ ఎంఎల్ రామచంద్రన్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుద్ధ సత్యనారాయణ, బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బుడిగ మల్లేష్,సీపీయూఎస్ఐ రాష్ట్ర నాయకులు గద్దపాటి సురేందర్, చామకూరి నర్సయ్య, బొడ్డు శంకర్, కనుకుంట్ల సైదులు, వెంకటయాదవ్, తిరుపతి, శ్రీకాంత్‌గౌడ్, విజయ్, రాగి మురళి, దాస్ ప్రభాకర్ సహచరి నిర్మల, కుమారులు ఏకలవ్య, ఆజాద్,ప్రజాసంఘాల నాయకులు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

26న మఠంపల్లిలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని మఠంపల్లి మండలకేంద్రంలో ఈనెల 26వ తేదీన పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.బీఆర్ఎస్ కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమానికి మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుని నాగుల్‌మీరా

నవతెలంగాణ-అనంతగిరి

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా షేక్ నాగుల్‌మీరాను నియమించినట్లు మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతిరెడ్డి, టీపీసీసీ సెక్రెటరీ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా నాగుల్‌మీరాను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లివాసు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్‌రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ బాబునాయక్, అమీనాబాద్ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, పాలారం గ్రామ శాఖ రామకోటయ్య పాలారంతండా గ్రామ శాఖ హటియానాయక్, మండల కార్యదర్శులు జొన్నలగడ్డ కోటేశ్వరరావు, గద్దె రామారావు, అనంతగిరి గ్రామ శాఖ సత్యానందం తదితరులు పాల్గొన్నారు.



స్వాగతం పలుకుతున్న చెత్తకుప్పలు

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామంలోకి వెళ్తుంటే రైస్‌మిల్లు వద్ద, ఊరు చివర చర్చి పక్కన చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. గ్రామాలలో స్వచ్ఛభారత్ లక్ష్యం నెరవేరడం లేదు. చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు గ్రామాల్లో పోగుచేసిన చెత్తను ఆయా గ్రామాల సరిహద్దుల్లో కుప్పలుగా పోస్తుండడంతో ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో అపరిశుభ్ర వాతావరణం నెలకొంటోంది. సేకరించిన చెత్తతో సంపదను సృష్టించి తద్వారా పంచాయతీలకు ఆదాయం సమకూర్చాలన్న లక్ష్యం కూడా నీరుకారుతోంది.తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి తడి చెత్తను వర్మికంపోస్టు కుండీలలో కంపోస్టు ఎరువుగా మార్చి విక్రయించడం ద్వారా ఆదాయం సమకూర్చేందుకు నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఆయా గ్రామాల్లో లక్షలాది రూపాయలు వెచ్చించి డంపింగ్‌యార్డ్ లు ఏర్పాటు చేశారు.అయితే గ్రామాల్లో ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించి గ్రామశివారులో ఖాళీగా ప్రదేశాల్లో వేస్తున్నారు.దీంతో ప్రతి గ్రామంలో సరిహద్దుల వద్ద చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి.గ్రామంలోకి ప్రవేశించే ముందే రోడ్లకు ఇరువైపులా చెత్తకుప్పలు దర్శనమివ్వడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దీంతో చెత్తను రోడ్లపక్కనే వేస్తున్నారు.అప్పుడప్పుడు ఈ చెత్తకు నిప్పు పెడుతుండడంతో పొగతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చెత్తను డంపింగ్ యార్డ్‌లకు తరలించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.





రైతుబంధు పేరుతో మిగతా సబ్సిడీలు ఎగ్గొట్టిన కేసీఆర్

నవతెలంగాణ-చివ్వెంల

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేసే సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందించకుండా కేవలం రైతుబంధు పేరుతో కాలం వెళ్ళబుచ్చుతున్నారని, వ్యవసాయ రంగాన్ని గాలికి వదిలేసి, అకాల వర్షాలతో నష్ట పోయిన వారికి కనీస నష్టపరిహారం అందించడం లేదని తెలంగాణ జన సమితి సూర్యాపేట నియోజకవర్గ అభ్యర్థి ధర్మార్జున్ విమర్శించారు. సోమవారం మండలంలోని జగ్గు తండాలో రైతులతో ముఖాముఖిగా మాట్లాడారు.రైతుబంధు చూపిస్తూ రైతుకు రావాల్సిన, కావాల్సిన, ఇతర వ్యవసాయ పరికరాలపై విత్తనాలు, ఎరువులపై సబ్సిడీలు ఎత్తివేశారన్నారు.ఇది రైతన్నకు ప్రభుత్వం చేస్తున్న ద్రోహమన్నారు.పెద్ద రైతులందరికీ కూడా రైతుబంధు వర్తింపచేస్తూ కౌలురైతులకు రైతుబంధు అందివ్వకపోవడం, కౌలు రైతు గుర్తింపుకార్డు ఇవ్వకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా గ్రామాల్లో సర్వే చేసి ప్రతి కౌలురైతుకు గుర్తింపు కార్డు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు గట్ల రమాశంకర్, మండలఅధ్యక్షుడు సుమన్‌నాయక్, మండల నాయకులు నాగరాజు,మల్సూర్, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్‌గౌడ్ ,యువజన సమితి జిల్లా నాయకులు గడ్డం యాకుబ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఉపాధిహామీ చట్టం పరిరక్షణ కోసం ఉద్యమించాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

జాతీయ ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం ఉద్యమిద్దామని డీబీఎస్‌యూ జిల్లాఇన్‌చార్జి దాసరి శ్రీనివాస్ అన్నారు.మండలం మహ్మదాపురం గ్రామంలో కేంద్ర ప్రభుత్వం పథకంలో చేస్తున్న పలు మార్పులపై ఈనెల 18 నుండి 24 వరకు హైదరాబాదులోని ఇందిరా పార్కులో జరగున్న దీక్షలను, 25వ తేదీన సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ ఉపాధి హామీకూలీలతో కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో కూలీలు నందిపాటి పుష్పలత, మామిడి సైదులు, సముద్రాల శ్రీనివాస్, కర్నాటి సైదులు, ఉప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.

యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడం కోసమే సీఎం కప్

నవతెలంగాణ-నాగారం

యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకే సీఎం కప్ టోర్నమెంట్‌ను మండలస్థాయిలో నిర్వహించామని వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల అన్నారు.సోమవారం నాగారం మండలకేంద్రంలో మండలస్థాయిలో నిర్వహించిన సీఎం కప్ టోర్నమెంట్‌లో జిల్లా స్థాయికి ఎంపికైన 35 మంది యువకులకు ఎస్.ఫౌండేషన్ ద్వారా దుస్తులను పంపిణీ చేశారు.విద్యతో పాటు క్రీడా స్ఫూర్తిగా విద్యార్థులకు అవసరమేనని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.శోభారాణి, సూపరింటెండెంట్ ముత్తయ్య, పంచాయతీ కార్యదర్శి కొమ్ము అరుణ్ ,బీఆర్ఎస్ మండల నాయకులు కూరం వెంకన్న పాల్గొన్నారు.



ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలను ఖండిస్తున్నాం

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరికిషోర్‌పై అనుచిత వ్యాఖ్యలు ఆరోపణ చేస్తున్న ప్రతిపక్షాల మాటలను పూర్తిగా ఖండిస్తున్నామని డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు తెలిపారు.సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే నివాసంలో ఆయన మాట్లాడారు.సీఎం కేసీఆర్ ఎమ్మెల్యేను ఉద్యమ నాయకుడుగా గుర్తించి టికెట్ ఇవ్వడంతో రెండు దఫాలుగా తుంగతుర్తి నియోజకవర్గంలో గెలిచి, ఉమ్మడి జిల్లాలో అత్యధిక నిధులతో పనులు పూర్తి చేసిన ఘనత మన ఎమ్మెల్యేకే దక్కిందని కొనియాడారు.ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల ప్రయోజనాల కోసం దళితబంధు ప్రవేశపెట్టగానే తిరుమలగిరిని పైలెట్ ప్రాజెక్టుగా చేర్చి సుమారు 2300 మందికి, దళితబంధు పథకాన్ని వర్తింపజేసేందుకు కృషి చేస్తున్నారన్నారు.తుంగతుర్తిలో 26 మందికి దళితబంధు పథకం కింద నేడు ఉపాధిపొందారన్నారు.దళిత నాయకుడు యుగంధర్‌కు ఎమ్మెల్యేకు, బీఆర్ఎస్‌తో సంబంధం లేదన్నారు.ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేస్తే ఎమ్మెల్యే మీద చెప్పడం దారుణమన్నారు.రానున్న ఎన్నికల్లో మూడోసారి ముచ్చటగా దళితులంతా ఐకమత్యంతో కూడి ఎన్నికల్లో గెలిపిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ దళిత నాయకులు,ఎంపీటీసీ చెరుకుసృజనపరమేశ్, విజయ్, నాగరాజు, తడుకమల్ల రవికుమార్, శ్రీకాంత్, సురేష్, సోమయ్య వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



25న సీపీఐ జాతీయ నాయకులు సూర్యాపేట జిల్లాకు రాక

నవతెలంగాణ-నేరేడుచర్ల

తెలంగాణ సాయుధ పోరాటయోధుడు,చింతలపాలెం గ్రామ నివాసి ఉస్తేల వీరారెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సీపీఐ జాతీయ,రాష్ట్ర నాయకులు జిల్లాలోని చింతలపాలెం గ్రామానికి ఈ నెల 25న విచ్చేయుచున్నారని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధానకార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు తెలిపారు.ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

లింగవివక్షను చూపొద్దు

నవతెలంగాణ-తిరుమలగిరి

లింగ వివక్షను చూపరాదని, సమాజంలో బాలబాలికలుందరూ సమానమని ఏఎన్ఎం రజిత అన్నారు.మార్పు సొసైటీ ఆధ్వర్యంలో కస్తూరి ఫౌండేషన్ ,దళిత ఉమెన్ కలెక్టివ్ వారి సహకారంతో తిరుమలగిరి మండలము వెలిశాల గ్రామంలో జరిగిన లింగవివక్ష, బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.బాలికకమిటీలను ఏర్పాటు చేసిన అనంతరం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.బాలికల మీద అసమానత ఆచారాల వ్యవహారాలు రుద్దరాదన్నారు. చిన్నవవయస్సులో బాలిలకను వివాహం చేసుకోవద్దన్నారు.బాలికలు ఆరోగ్యా సూత్రాలను అనుసరించాలన్నారు.శానిటరీ నాపికిన్స్ వాడాలన్నారు.ఆరోగ్య సమస్యలు వుంటే వెంటనే తమకు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్పు సొసైటీ బాధ్యులు పొరెల్ల విప్లవకుమార్, అంగన్వాడీ కార్యకర్తలు వీరమ్మ, సురక్షిత,ఆశావర్కర్లు,వినోద,కమల కిషోరబాలికలు అనూష,కవిత,దీపిక, సుమలత, శోభ, రజిత, రేష్మా, కరిష్మా, గీతాంజలి, రమా, విజయ తదితరులు పాల్గొన్నారు.



పారిశుధ్య పనుల పరిశీలన

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సోమవారం మూడవవార్డులో ఏర్పాటుచేసిన ప్రత్యేక పారిశుధ్యకార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ వైస్‌చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి,మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ పరిశీలించారు.వారు వీధులలో పర్యటించి పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు ఎనుగుల నాగన్న, మహేశ్వరం సందీప్‌నేత, కిషోర్‌రెడ్డి, బోండ్ల జగన్, ఎర్రగణేష్, పరమేష్, పులిమామిడిమహేష్,యాకన్న,సత్యం, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



పెండ్లి వేడుకల్లో అపశృతి-బాలిక మృతి

నవతెలంగాణ-అనంతగిరి




పెండ్లి వేడుకల్లో అపశృతి జరగడంతో బాలిక మృతి చెందిన సంఘటన మండలంలోని బొజ్జగూడెంలో సోమవారం చోటుచేసుకుంది.ఎస్సై ఐలయ్య తెలిపిన వివరాల ప్రకారం..బొజ్జగూడెం గ్రామంలో ఆదివారం రాత్రి సమయంలో అదే గ్రామానికి చెందిన భూక్యా కోట్యా కుమార్తె వివాహం అనంతరం రాత్రి పెండ్లి ఊరేగింపు నడుస్తుండగా పెండ్లి కుమార్తె వరుడు ఇరువురు ఉన్న కారులో కూర్చొని ఊరేగింపు వెళ్తున్నారు.అదే కారులో వెనుక సీటులో కూర్చున్న బానోతు వెంకటేశ్వర్లు కుమార్తె బానోతు ఇంద్రజ(09), కారు వెనక సీట్‌లో కూర్చొని తలకాయ బయట పెట్టుకొని డ్యాన్స్ చూస్తుండగా కార్ డ్రైవర్ శేఖర్ నిర్లక్ష్యంగా కారు అద్దం బటన్ నొక్కి పైకి లేపినట్లు తెలిపారు.అదే సమయంలో డోర్ గ్లాసుల మధ్యన పాప మెడపడి ఊపిరాడక్క అక్కడికక్కడే మృతి చెందింది.మృతురాలి తండ్రి బానోతు వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు కార్ డ్రైవర్ శేఖర్‌పై కేసు నమోదు చేశారు.బాలిక శవానికి ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించారు.

విద్యుద్ఘాతంతో ఎద్దు మృతి

నాగారం: విద్యుద్ఘాతంతో ఎద్దుమృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని ఫణిగిరి గ్రామంలో చోటుచేసుకుంది. రైతు తెలిపిన వివరాల ప్రకారం.. మండలపరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన వంగూరి కొమురయ్య రైతు ఎద్దు రోజువారీగా తన వ్యవసాయ క్షేత్రంలో మేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతమై అక్కడికక్కడే మృతి చెందింది.ఎద్దు విలువ సుమారు రూ.80 వేలు ఉంటుందని బాధితరైతు వాపోయాడు.





అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

యాదాద్రిభువనగిరి

మంగళవారం 23 మే 2023

పండుగలతో మానసిక ప్రశాంతత

నవతెలంగాణ- రామన్నపేట

పండుగలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో మానసిక ప్రశాంతతను కలిగిస్తాయని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం మండలంలోని ఎన్నారం గ్రామంలో గంగ దేవమ్మ పండుగ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రశాంతంగా పండగ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి, కార్యదర్శి పోషబోయిన మల్లేశం, స్థానిక సర్పంచ్ మెట్టు మహేందర్ రెడ్డి, ఎంపిటిసి ఏనుగు పుష్ప వెంకట్ రెడ్డి, గాదె పారిజాత ముకుందం, ఉప సర్పంచ్ పల్సం బిక్షం, యాదవ సంఘం అధ్యక్షుడు సల్ల శంకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు కొండూరు శంకర్, వార్డు సభ్యులు జాలా ఉమా రమేష్, జాల ఉపేందర్, కక్కిరేణి లక్ష్మణ్, నాయకులు మెట్టు శ్రీనివాసరెడ్డి, పురుషోత్తం రెడ్డి పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

నవతెలంగాణ- ఆలేరురూరల్



మండలంలోని షారాజీపేట గ్రామంలో పుట్టల వెంకటేష్‌కు రూ.56,500, బండ యాదయ్యకు రూ.60000 సీఎం రీలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం సర్పంచ్ బండ పద్మ పర్వతాలు, ఉప సర్పంచ్ కంతి మహేందర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బండ మహేందర్ ,ప్రధాన కార్యదర్శి దూడల శ్రీధర్ ,సోషల్ మీడియా మండల కన్వీనర్ శ్రీనివాస్ ,వార్డు సభ్యులు పసుపుల సురేష్ ,బచ్చు అనిల్ ,బాబు, ఆంజనేయులు, ఎల్లయ్య ,సమ్మన్న ,కిష్టయ్య, లక్ష్మయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట కేజీబీవీ, యూఆర్ఎస్‌ల ధర్నా

నవతెలంగాణ -భువనగిరిరూరల్

కేజీబీవీ, యూఆర్ఎస్ఉపాధ్యాయుల, సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు మిరియాల దామోదర్ ముక్కెర్ల యాదయ్యలు మాట్లాడుతూ కేజీబీవీ, వయు ఆర్ ఎస్ ఉపాధ్యాయుల సర్వీసులు రెగ్యులరైజ్ చేయాలని ఆలస్యమైన సందర్భంలో మినిమం బేసిక్ పేను అమలు చేయాలని, ,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.జూన్ 8న డీఎస్సీ ముట్టడి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ రాష్ట్ర కమిటీ కన్వీనర్ సిహెచ్ లక్ష్మి, యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ వెంకటాచారి, జిల్లా కోశాధికారి ఇటికాల మల్లేశం, జిల్లా కార్యదర్శిలు కంచి రవికుమార్ పత్రిక కన్వీనర్ పి గోపాలకృష్ణ టి ఉప్పలయ్య డి నరేష్ ,ఎస్ కవిత సుజాత, క్రాంతి, రమేష్ ,యాకయ్య సునీత, శ్యామల జ్ఞానేశ్వరి పాల్గొన్నారు.



కూలీల వేతనాలు వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

ఉపాధి కూలీలకు చెల్లించాల్సిన బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయకార్యదర్శి జి.శ్రీనివాస చారి డిమాండ్ చేశారు. సోమవారం ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని వాయిల్లపల్లి, గొల్లగూడెం గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద పనులు చేస్తున్న ప్రాంతాలు పరిశీలించికూలీలతో మాట్లాడారు. కూలి డబ్బులు వారం వారం ఇవ్వడం లేదని కూలీల ఆవేదన వ్యక్తం చేశారు. 40మందికి రావాల్సిన డబ్బులు చెల్లించడం లేదన్నారు. డబ్బులు వచ్చినట్టు కంప్యూటర్ లోచూపిస్తున్నప్పటికి డబ్బులు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. వేసవిలో కూలీలకు పని ప్రాంతంలో టెంట్లు,తాగు నీళ్ల వంటి వసతులు కల్పించడం లేదన్నారు. రోజు కూలీ రూ.600లు చెల్లించాలన్నారు.రెండుసార్లు ఆఫ్ లోడు విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు చింత కాయల నర్సింహా,మండల నాయకలు కుక్కల అంజయ్య, సిహెచ్.సత్తయ్య,కోల పుల్లయ్య,పడుసనబోయిన అంజయ్య,మెరుగు లత,మెరుగు అంజమ్మ, గుంటోజు పాండయ్యం,జక్కర్తి బిక్షమయ్య,జక్కర్తి కవిత,చింతకాయల పూర్ణమ్మ,బంటులక్ష్మమ్మ,పడుసన బోయిన యశోద తదితరులు పాల్గొన్నారు.

యుగంధర్‌పై దాడిని నిరసిస్తూ రాస్తారోకో

నవతెలంగాణ- మోత్కూర్

న్యాయవాది పర్రెపాటి యుగంధర్ పై తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అనుచరుల దాడికి నిరసనగా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం అఖిలపక్షం, విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ ప్రతిపక్ష నాయకులే ఉండకూడదన్న భావనలో ఉన్నారని, ప్రశ్నిస్తే అక్రమ కేసులు దాడులకు ఉసిగొల్పుతున్నారని విమర్శించారు. ప్రజా



సమస్యలపై ప్రశ్నించిన యుగేందర్ ను ఎమ్మెల్యే అనుచరులు విచక్షణారహితంగా కొట్టారని, ఎమ్మెల్యే వెంటనే స్పందించి యుగంధర్ పై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు గడ్డం నర్సింహ, బీజేపీ పట్టణ అధ్యక్షుడు బయ్యని రాజు, రైల్వే బోర్డు మెంబర్ కొణతం నాగార్జున రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కారుపోతుల వెంకన్న, టీడీపీ మండల అధ్యక్షుడు సుదగాని పాండు, బీఎస్పీ నాయకుడు ఎర్రవెల్లి నర్సయ్య, సీపీఐ పట్టణ కార్యదర్శి పుల్కరం మల్లేష్, నాయకులు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మరాటి అంజయ్య, డి.సత్యనారాయణ ఎండి. గాలిబ్, సజ్జనం మనోహర్, రాచకొండ బాలరాజు, పోచం సోమయ్య, చొల్లేటి నరేష్, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థిని భార్గవికి సన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల పట్టణ కేంద్రంలోని దీవీ జూనియర్ కళాశాల విద్యార్థిని పల్సం భార్గవి తండ్రి ఇంటర్ ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 983 మార్కులు సాధించినందుకు గాను సోమవారం పట్టణకేంద్రంలో మున్సిపల్ చైర్మెన్ వేన్‌రెడ్డి రాజు బార్గవిని సన్మానించారు. ఇంకా ఉన్నత చదువులు చదవాలని చదువు కొనసాగించడం కోసం ఎలాంటి సహకారం కావాలన్నా చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆలె నాగరాజు, గోపగాని లక్ష్మణ్, నాయకులు అంతటి బాలరాజు పాల్గొన్నారు.

ఆంధోల్‌మైసమ్మ దేవాలయ కార్యనిర్వహణాధికారి మోహన్‌బాబుకు సన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్

మండలంలోని దండుమల్కాపురం ఆంథోల్‌మైసమ్మ దేవాలయ కార్యనిర్వహణాధికారిగా ఎస్.మోహన్‌బాబుబాధ్యతలు స్వీకరించారు. సోమవాం దేవాలయంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట శేఖర్‌రెడ్డి, మల్కాజిగిరి బాబు, అత్తాపురం ప్రతాప్‌రెడ్డి, ముదిగొండ శంకరయ్య, సుంకరి రమేశ్, కొక్కు నవీన్‌కుమార్, పిల్లా ఈరయ్య, బండారు పొన్నయ్య కోయ్యడశ్రీధర్‌గౌడ్, ఈడ్దుల మహేందర్ యాదవ్, పెరుమాళ్ల రాజీవ్, చిట్టంపల్లి చంద్రశేఖర్, బొర్రజంగారెడ్డి, దేవాలయ అర్చకులు పాల్గొన్నారు.



నగదు బదిలీ ద్వారానే గొర్రెలు పంపిణీ చేయాలని జీఎంపీఎస్ ధర్నా

నవతెలంగాణ -భువనగిరిరూరల్



రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకం రెండవ విడత నగదు బదిలీ ద్వారానే అమలు చేయాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు దయ్యాల నర్సింహ ,మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జీఎంపీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకం రెండో విడత ఐదేండ్లుగా ఆగిందని,గొర్రెలు పంపిణీ ప్రారంభిస్తామని ప్రభుత్వం అనేకసార్లు హామీ ఇచ్చినా అమలు కావడం లేదని విమర్శించారు. జిల్లాలో రెండో విడత గొర్రెల కోసం 15392 మంది లబ్దిదారులు ఎదురుచూస్తున్నారన్నారు.వెంటనే ప్రభుత్వం స్పందించి నగదుబదిలీ ద్వారా నగదుబదిలీ ద్వారా గొర్రెలను పంపిణీచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ మాజీ డైరెక్టర్లు కల్లూరు మల్లేశం, బండారు నర్సింహ సంఘీభావం తెలిపారు.అనంతరం ధర్నా చౌక్ నుండి ప్రదర్శనగా వెళ్లి జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బుడుమ శ్రీశైలం, జిల్లా సహాయ కార్యదర్శి ఎల్లంల సత్యనారాయణ, కొండె శ్రీశైలం, జోగు శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు రేకల శ్రీనివాస్, గంగాదేవి జంగయ్య, తుమ్మేటి బాలకృష్ణ, కడెం బీరప్ప, గుజ్జ మల్లేష్, జెట్ట చిరంజీవులు, జెనిగెల యాదయ్య, రాజలింగం, దేవుని బాలయ్య, పాక జహంగీర్, అయిలయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం

నవతెలంగాణ -బొమ్మలరామారం



మండల కేంద్రంలోని గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 50లో నిజాం కాలం నాటి నక్ష మ్యాప్ లో ఉన్న బాట పూర్తిగా కబ్జాకు గురైంది. ఆ స్థలంలో రీజేన్సీస్ బాంబుల కంపెనీ యాజమాన్యం అనుమతి లేకుండానే నూతన భవనం నిర్మాణాలు చేపడుతుంది. అడిగే వారు లేకుండా కంపెనీ యాజమాన్యం ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు మండిపడ్డారు. సోమవారం అక్రమ నిర్మాణాన్ని ఆ పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 50 సర్వేనెంబర్ లో ఉన్న నక్ష బాటలో గోదామును నిర్మాణం చేస్తున్నారన్నారు. సుమారు 100 సంవత్సరాల క్రితం రజాకారుల కాలం నుండి 700 నాలుగు బై గుంటలు ఎకరాల భూమి 50 సర్వే నెంబర్లు ఉండేది. కానీ అధికారులు ధరణిలో బాంబుల కంపెనీ యాజమాన్యానికి 1100 ఎకరాల భూమిని ధరణిలో ఎక్కించి పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చారన్నారు.ఇదే భూమిలో పేదవాళ్లైనా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల రైతులకు ఎకరం రెండు ఎకరాల భూమి సేద్యం చేసుకుని జీవనం గడపాలని ఇచ్చినట్టు తెలిపారు..రైతులకు ధరణిలో పేరు నమోదు చేయకుండా పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. అధికారుల బాంబుల కంపెనీ యజమానానికి మాత్రం వత్తాసు పలుకుతూ 1100 ఎకరాల భూమిని కట్టబెడుతున్నారని పేర్కొన్నారు. గతంలో కలెక్టర్ దృష్టి కూడా తీసుకుపోయినా స్థానికంగా ఉన్న అధికారులు 1100 ఎకరాల భూమి గతంలోనే ఉన్నదని వారికి వత్తాసు పలుకుతున్నారని.ఇప్పటికైనా అక్రమంగా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న బాంబుల కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకొని గతంలో ఇచ్చిన పేద రైతులకు పట్టా సర్టిఫికెట్లు ఇచ్చి ఆదుకోవాలని, అక్రమంగా 50 సర్వే నెంబర్ నక్షబాటను ఆక్రమించుకుంటున్న బాంబుల కంపెనీ యాజమాన్యం పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ర్యాకలశ్రీశైలం ,నాయకులు కెసరం యాదగిరి, సంసారం నాగరాజు, మల్లయ్య, మహేష్, బిక్షపతి, స్వామి,ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా కిష్టయ్యను నియమించాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా మండలంలోని తూప్రాన్‌పేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఆల్మస్‌పేట కిష్టయ్యను నియమించాలని కోరుతూ మండల ఎస్సీ విభాగానికి చెందిన అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు సోమవారం పట్టణకేంద్రంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. వినతి పత్రం అందజేసినవారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్క నిరంజన్‌గౌడ్, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు తూర్పుంటి యాదయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు కె.లింగస్వామి, బి. మల్లేశం, మల్కాపురం ఎంపీటీసీ సిహెచ్. శ్రీనివాసరావు, సర్పంచ్ వి.యాదగిరి, ఉప సర్పంచ్ కృష్ణ, కాట్రేవ్ ఉపసర్పంచ్ బి.యాదయ్య లింగోజిగూడెం మాజీ సర్పంచ్ యూ నర్సింహ, మందోల్లగూడెం మాజీ సర్పంచ్ బి. శంకరయ్య, బి.నర్సశ్, బి. పరమేశ్, తూప్రాన్‌పేట ఉపసర్పంచ్ మాధవరెడ్డి, బి.లింగస్వామి, తంగడపల్లి మాజీ ఎంపీటీసీ జి.కృష్ణ ఉన్నారు.



ప్రగతిశీల యువజన సంఘం పోస్టరావిష్కరణ

నవతెలంగాణ -ఆలేరుటౌన్

పీవైఎల్, ప్రగతిశీల యువజన సంఘం ,ఖమ్మంలో , 5,6 తేదీల్లో నిర్వహించే తెలంగాణ రెండవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో సోమవారం సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా అధ్యక్షులు మరుజోడు సిద్దేశ్వర్, కార్యదర్శి ఎలగందుల సిద్దులు, డివిజన్ అధ్యక్షులు వడ్లకొండ నాగరాజు, కార్యదర్శి శీకిలం కుమారస్వామి, ఇక్కిరి శ్రీనివాస్, శ్రీకాంత్, నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే చిరుమర్తి శంకుస్థాపన

- **మంచినీటి కోసం మొరపెట్టుకున్న పట్టణవాసులు**
- **అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం**

నవతెలంగాణ- రామన్నపేట



రామన్నపేట పట్టణంలో రూ.70 లక్షల వ్యయంతో పలు వార్డుల్లో నిర్మించనున్న సిసి రోడ్లు, డ్రైనేజీ పనులకు, రూ.10 లక్షల వ్యయంతో స్థానిక బిసి కాలనీలో నిర్మించనున్న బుడగ జంగాల కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు సోమవారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్విరామంగా కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి కేసీఆర్, జిల్లా మంత్రి జగదీశ్ ఆశీస్సులతో కోట్లాది రూపాయల నిధులు గ్రామాల్లోకి తీసుకురాగలిగామన్నారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేసుకోగలిగామని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. పట్టణవాసులు ప్రజలందరూ కేసీఆర్ ప్రభుత్వానికి, బీఆర్ ఎస్ పార్టీ కి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి, ఎంపీటీసీ గొరిగే నరసింహ, వివిధ గ్రామాల సర్పంచులు అప్పం లక్ష్మీనర్సు, గుత్త నరసింహారెడ్డి, పిఆర్ఏఈ గాలయ్య, ట్రాన్స్కో నరసింహ, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఉదయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, పట్టణ అధ్యక్షులు పోతరాజు సాయికుమార్, నాయకులు పున్న జగన్మోహన్, బొక్క పురుషోత్తం రెడ్డి, నీల దయాకర్, బందెల రాములు, రామిని రమేష్, మండల కోఆప్షన్ సభ్యులు ఆమేర్, జాడ సంతోష్, బడుగు రఘు, ఆముద లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

మంచినీరు కొనుక్కొని తాగుతున్నాం

నాకు ఎవరూ లేరు పెన్షన్, ఇల్లు ఇప్పించయ్యా

మిషన్ భగీరథ పథకం ద్వారా వచ్చే త్రాగునీరు అందడం లేదని, తాగునీరును ఇంకా కొనుక్కుని తాగాల్సిన పరిస్థితి దాపరించిందని పట్టణ కేంద్రానికి చెందిన కురుమవాడ, బీసీ కాలనీ లకు చెందిన మహిళలు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడానికి రామన్నపేటకు సోమవారం వచ్చిన స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో మొరపెట్టుకున్నారు. కురుమవాడకు చెందిన ఒక వృద్ధురాలు నాకు నిలువ నీడ లేదని, నాకు ఎవరూ లేరని ఇల్లు ఇప్పించాలని వేడుకున్నారు. మరో మహిళ నాకు ఇంకా పెన్షన్ రావడం లేదని పెన్షన్ ఇప్పించాలని కోరింది. ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేస్తుందని, ఎవరు తొందరపడద్దని అందరికీ అన్ని అందుతాయని ఎమ్మెల్యే చిరుమర్తి నచ్చ చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు అండగా నిలవాలని, మరో మారు బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని తీసుకురావాలని ఆయన కోరారు. తాగునీరు ఎందుకు రావడం లేదని ఆర్డబ్ల్యూఎస్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నించారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ కృష్ణ మంచినీరు అందేలాగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి, ఆర్డబ్ల్యూసీ ప్రశాంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఖదీర్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

- **ముగ్గురికి తీవ్రగాయాలు,నలుగురికి స్వల్ప గాయాలు**

నవతెలంగాణ -ఆలేరుటౌన్





రోడ్డు ప్రమాదంలో మహిళ మృతిచెందగా ముగ్గురికి తీవ్రగాయాలు, నలుగురికి స్వల్పగాయాలైన సంఘటన సోమవారం ఆలేర్ పట్టణంలోని బైపాస్ వరంగల్, హైదరాబాద్ జాతీయ రహదారి దర్గా సమీపంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జనగాం జిల్లా మరిగడికి చెందిన కమలమ్మ కోబాల్ కుటుంబం హైదరాబాదులో పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నది. కూతురు వైద్య పరీక్షలు నిమిత్తం ఆటోలో జనగాంకు వస్తున్నారు. పట్టణకేంద్రంలోని ఆటో దర్గా వద్ద చేరిన క్రమంలో అదే రూట్‌లో వెనుకగా వస్తున్న హెస్ట్రో వాహనం ఆటోను ఢీ కొట్టింది. అదే వేగంతో కుడి వైపున ఉన్న డివైడర్‌ను దాటి ఎదురుగా వచ్చిన స్కార్పియోని ఢీ కొట్టింది. ఈ మొత్తం సంఘటనలను ఆటోలో ఉన్న కమలమ్మ(42) మృతిచెందింది. ఆమె భర్త కోబాల్ ,కూతురులకుస్వల్ప గాయాలయ్యాయి. హనుమకొండ ఒకే కుటుంబానికి చెందిన వంశీకృష్ణ, నిహారులకు తీవ్ర గాయాలయ్యాయి, జనగామకు చెందిన వర్షిత , హనుమకొండ మమత, హనుమకొండ మహేష్ , హనుమకొండ యాదగిరి లకు స్వల్ప గాయాలయ్యాయి. స్కార్పియోలోని ఉన్న మమతకు, హోస్టల్ లో ఉన్న డ్రైవర్ కు గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం వీరిలో కొందరిని హైదరాబాద్‌కు, జనగామకు తరలించారు. కమలమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై వెంకట్ శ్రీనివాస్ తెలిపారు.

త్వరలోనే గుట్ట మున్సిపాలిటీకి నూతన భవనం

నవతెలంగాణ -యాదగిరిగుట్ట



ప్రస్తుతం ఉన్న మున్సిపాలిటీ భవనం శిథిలావస్థకు చేరిందని ఇప్పటికే నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా హెమెందర్ గౌడ్ కమిషనర్ చక్రపాణిలు తెలిపారు.సోమవారం తాత్కాలిక మున్సిపల్ కార్యాలయాన్ని పాత మున్సిపల్ కార్యాలయం పక్కనే ఉన్న మున్సిపల్ స్థలమైన లాడ్జిలో ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే మూడు కోట్ల 20 లక్షలు నిధులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ప్రస్తుతం ప్లానింగ్ స్టేటస్ లో ఉందన్నారు .ఇప్పటికే పాత భవనాన్ని ఆర్ అండ్ బికి అప్పగించామని త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు.ప్రజలకు ఇబ్బంది లేకుండానే పాత భవనంనుండి కొత్త భవనంలోకి ఆఫీసును మార్చాల్సి వచ్చింది అన్నారు.నూతన భవనం కంప్లీట్ అయ్యేవరకు ఇందులోనే తాత్కాలిక కార్యాలయం కొనసాగుతుందన్నారు.సచివాలయం ప్లాన్ మోడల్గా మున్సిపల్ నూతన కార్యాలయాన్ని నిర్మించేందుకు ప్లాన్ రెడీ అవుతుంది అన్నారు.మున్సిపల్ నూతన కార్యాలయం ప్రారంభ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మేడబోయినకాటంరాజు ,కౌన్సిలర్లు గౌలిగర్ అరుణ,సీస విజయలక్ష్మి ,అనిల్ తాళ్లపల్లి నాగరాజు ,బూడిది సురేందర్ ,ముక్కెర్ల మల్లేష్ ,ఆవుల మమత కోఆప్షన్ సభ్యులు పెరబోయిన పెంటయ్య,సయ్యద్ బాబ,లు పాల్గొన్నారు.



భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

భాగ్యరెడ్డివర్మ 135వ జయంతి వేడుకలను సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి ఆయన చిత్రపటానికి పుల మాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ, రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డివియసి మెంబర్స్, అన్ని శాఖల జిల్లా అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

- **అడిషన్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వివిధ సమస్యలపై 36 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ వాటిలో రెవెన్యూ శాఖ 24, ఎస్సీ కార్పొరేషన్ 1, మున్సిపాలిటీ 1, విద్య శాఖ 1 , ఏరియా ఆసుపత్రి 1, ఎంపిడిఓ 1 , ఉపాధి కల్పన 1, వెనకబడిన తరగతులు 1, డిపిఓ 2, ఎం డి ఓ 1, ఈఈ పి.ఆర్ 2 స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం.నాగేశ్వరావు చారి, సూపరింటెండెంట్ నాగలక్ష్మి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



రాజేందర్‌కు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే వేముల

నవతెలంగాణ -రామన్నపేట



అనారోగ్యంతో అకస్మాత్తుగా ఆదివారం రాత్రి మృతి చెందిన మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ మోకాళ్ళ రాజేందర్ (36) భౌతిక కాయంపై సోమవారం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రాజు కుమారుని విద్యాభ్యాసానికి సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు గోదాసు పృథ్వీరాజ్, ఎండి అక్రమ్, కొమ్ము శేఖర్, కోట సుధాకర్, సాల్వేర్ లింగం, గొలుసుల ప్రసాద్, శ్రీకాంత్, సాల్వేర్ ప్రవీణ్, కాలేరు నటరాజ్ తదితరులు ఉన్నారు.

నిజాలు రాస్తే జైలుకు పంపుతారా..

నవతెలంగాణ- ఆలేరురూరల్



నిజాన్ని నిర్భయంగా రాస్తే జైలుకు పంపుతారా అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు అన్నారు. సోమవారం మండలంలోని టంగుటూరు గ్రామంలో ఇటీవల అరెస్టు చేసిన జనం టీవీ శంకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాచారం లేకుండా పోలీసులు శంకర్‌ను తీసుకెళ్లడం బాధాకరమన్నారు. వెంటనే శంకర్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు జాలపు లక్ష్మి, బొమ్మ కంటి లక్ష్మీనారాయణ ,నాయకులు బండా శ్రీనివాస్ ,రాములు, ఉప్పలయా,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మనగ్రోమోర్ సెంటర్‌లో తనిఖీలు

నవతెలంగాణ-చౌటుప్పల్



మండలంలోని బీఎస్‌సీడ్ ప్రాసెసింగ్ యూనిట్, మనగ్రోమోర్ సెంటర్లలో సోమవారం వ్యవసాయ స్క్వాడ్‌టీమ్ ఇన్‌చార్జి, ఏడీఏ బి.వెంకటేశ్వర్లు , ఏఓ యాదగిరిరావు తనిఖీ చేశారు. మనగ్రోమోర్‌లో సోనమ్‌సీడ్స్ కంపెనీలకు సంబంధించిన వరివిత్తనాల బ్యాగులు సరైన లేబ్లింగ్‌లేనందున 447 వరి సంచులు, సమారు రూ.5లక్షల విలువగల సరుకునకు సంబంధించి స్టాక్ క్రయ విక్రయాలు జరపకూడదని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ మహేశ్, మండల వ్యవసాయాధికారి నాగరాజు, పాల్గొన్నారు.

ఎక్సైజ్ సీఐ దీపిక, ఎస్సై మల్లేశంలకు సన్మానం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

పట్టణకేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ దీపిక, ఎస్సై మల్లేశంలను తీరాల కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం తేరాల అధ్యక్షులు బోలగాని ముత్యాల గౌడ్ , ఉపాధ్యక్షులు మొగుల గాని సిద్దిరాములు గౌడ్ , సంఘం జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బండి రాజు గౌడ్, కోశాధికారి బండి సత్యనారాయణ గౌడ్, దూడల వీరస్వామి గౌడ్, కూడా శ్రీశైలం గౌడ్,సుదగాని శ్రీలత గౌడ్, సీస సత్తయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ -వలిగొండరూరల్

మండలంలోని గొల్లేపల్లిలో ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రి పాలు కావడంతో ఎర్ర పాపమ్మకు రూ.20 వేలు, గంగదేవి నరేందర్ కు రూ.10 వేలు ,ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మంతి పెంటయ్య కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో సోమవారం స్థానిక మాఆర్ఎస్ నాయకులు బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూడూరు శివశాంత్ రెడ్డి , క ల్యూరి నర్సింహా , భిక్షమయ్య , యాదయ్య , జలంధర్ రెడ్డి , ఎల్లంద వెంకట్ రెడ్డి , మల్లేష్ , సుధాకర్ , అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



తాగునీరిప్పించాలని గ్రామపంచాయతీ ఎదుట ధర్నా

నవతెలంగాణ-మిర్యాలగూడ

తాగునీరు ఇప్పించి తమ దాహార్తిని తీర్చాలని కోరుతూ మండలంలోని జప్తివీరప్పగూడెం గ్రామస్తులు సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.సుమారు రెండుగంటల పాటు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ నెలరోజులుగా నీళ్ల సరిగా రాక గ్రామస్తులు నీటి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఐదురోజులుగా తాగేందుకు నీరు లేక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు.మండే ఎండాకాలంలో నీటి సమస్య తీవ్రంగా ఉందని ఆరోపించారు.మూగజీవులు నరకయాతన అనుభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.గ్రామంలో విద్యుత్, మోటారు, ట్యాంకర్ అందుబాటులో ఉన్నప్పటికీ అధికారులు సిబ్బంది మధ్య సమన్వయం లోపించడం పాలకులు పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.గ్రామంలో నెలకొన్న సమస్యను 24 గంటల్లోపు పరిష్కరించాలని లేనిపక్షంలో గ్రామపంచాయతీ కార్యాలయంఎదుట నిరవధిక ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,అఖిలపక్ష నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని 8వ వార్డు కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత అన్నారు.పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా నేరేడుచర్ల మున్సిపాలిటీపరిధిలోని 8వ వార్డులో పారిశుధ్య నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లుతో పాటు పాల్గొని మాట్లాడుతూ వీధులలో పిచ్చి మొక్కలు తొలగించి మురుగు కాలవలో చెత్తను తీసివేసి మురుగుకాలువలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలన్నారు.డ్రయినేజీ వెంబడి పిచ్చిమొక్కలు తొలగించాలన్నారు.రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని వార్డులోని ఇండ్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు.నీరు నిల్వ ఉంటే దోమలు చేరి ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉన్నందున పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లను కూల్చివేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ నజీర్, సిబ్బంది సైదులు, నగేష్,నగేష్, రాములు, గ్రామస్తులు వేముల ఫ్రాన్సిస్,రాగిరెడ్డి వెంకటరెడ్డి, నాగయ్య, ఆవుల గోపాల్ తిరుపతమ్మ పాల్గొన్నారు.

గ్రంథాలయంలో ఘనంగా భాగ్యారెడ్డివర్మ జయంతి

నవతెలంగాణ- నల్లగొండ

తెలంగాణ వైతాళికులు, దళితులు అభ్యున్నతి కోసం నిర్విరామంగ కృషిచేసిన బాగ్యారెడ్డివర్మ 135వ జయంతిని సోమవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాగ్యారెడ్డివర్మ చిత్రపటానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్రెడ్డి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ కార్యక్రమంలో రచయిత కొమటిరెడ్డి బుచ్చిరెడ్డి, సహాయ గ్రంథపాలకులు కట్టనాగయ్య, జూనియర్ అసిస్టెంట్ యం. రాజేశ్, బి.శ్రీనివాస్ మరియు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు. కోరారు.

దేవాలయాలభివృద్ధికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-చింతపల్లి



ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని, ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.సోమవారం చింతపల్లి మండలంలోని వర్మాల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ముత్యాలమ్మ బొడ్రాయి ప్రతిష్ఠమహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి,జెడ్పీటీసీ ప్రవీణా వెంకటరెడ్డి,సర్పంచ్ విజమూరి రవి,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గున్రెడ్డి శ్రీనివాస్రెడ్డి,రైతుబంధుమండల అధ్యక్షులు ఉజ్జయిని విద్యాసాగర్రావు, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్చైర్మెన్ గోపిడి కిష్టారెడ్డి,మహిళా అధ్యక్షురాలు పున్రెడ్డి సుమలిరెడ్డి,ఎస్టీ సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్నాయక్,బీఆర్ఎస్ నాయకులు మర్ల నందయ్య,ఉడత అక్రం యాదవ్,మాస భాస్కర్,దండేటికార్ ప్రసాద్,కుంభం శ్రీశైలం,వందనపు ఆంజనేయులు,యం.డి ఖాలేద్,నల్లశంకర్,సిమర్ల శ్రీనుయాదవ్,రమేష్నాయక్,బాలాజీ,వరికుప్పల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మినీ మహానాడుకు తరలిన టీడీపీ నేతలు

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గంలో సోమవారం నిర్వహించిన నల్లగొండ పార్లమెంట్ మినీ మహానాడుకు నల్లగొండ నియోజక వర్గ కోఆర్డినేటర్ ఎల్ వి యాదవ్ ఆధ్వర్యంలో నల్లగొండ నియోజవర్గం టిడిపి నేతలు తరలి వెళ్లారు. జిల్లా కేంద్రం నుండి తరలి వెళ్లే టిడిపి నేతలు బక్కతోళ్ల ఇస్తారి, గుండు వెంకటేశ్వర్లు, బొంత రమేష్, ఎంఏ రఫీక్,గోగుల నాగరాజు,డి నర్సింహారావు,కొండేటి దయాకర్, దోటి సైదులు, మహేశ్వరం గోపాల్, వీర్ల పరమేష్, జనార్దన్ రెడ్డి, శంకర్, కొండల్, కొప్పుల శంకర్, నాగయ్య తదితరులు ఉన్నారు.

ఆశా వర్కర్లకు పరీక్షను వెంటనే రద్దు చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ -తుర్కపల్లి



తుర్కపల్లి



మిర్యాలగూడ

ఆశా వర్కర్లకు ఎగ్జామ్ను వెంటనే రద్దు చేయాలని ,పారితోషికాలను రూ.18,000 పెంచి ఫిక్సిడ్ వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు లో భాగంగా తుర్కపల్లి మండల కేంద్రం సీఐటీయూ లో వైద్యాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ గర్భిణీ, బాలింతలు, చిన్నపిల్లలకు, ఇతర ప్రజలకు ఆశాలు సేవలందిస్తున్నారని,కరోనా మహమ్మారి కాలంలో కరోనాను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారని,డబ్ల్యుహెచ్ఓ ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశా వర్కర్లకు అవార్డును కూడా ప్రకటించిందని తెలియజేశారు.ఇన్ని పనులు నిర్వహిస్తూ,ఇంత సీనియారిటీ ఉన్న ఆశా వర్కర్లను కొత్తగా ఎగ్జామ్ నిర్వహిస్తామనడం సరికాదన్నారు. జూన్ 12 న కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించనున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు పోతరాజు జహంగీర్,మండల కన్వీనర్ తూటి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు .

మిర్యాలగూడ : ఆశాలకు పెట్టే ఎగ్జామ్స్ ను ప్రభుత్వం వెంటనే రద్దు చేసుకోవాలని ఆశ వర్కర్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో సోమవారం ఆశ నోడల్ అధికారులు, శారద కుమారి, ప్రకాష్ నగర్ పిహెచ్ సి వైద్యాధికారి ప్రసన్న లక్ష్మి లకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఆశా వర్కర్లకు 18 వేలు పారితోషకం ఇవ్వాలని, ప్రతి నెల జీతం సక్రమంగా ఇవ్వాలని, అదనపు పనులు ఆశాలతో చేయించకూడదన్నారు. టీబీ స్పుటం డబ్బాలను ఆశాలతో చేయించే పనిని రద్దు చేయాలన్నారు. టీబీ, లెప్రసి, కంటి వెలుగు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు పని భారం తగ్గించి జాబ్ కార్డులు విడుదల చేయాలన్నారు పెండింగ్ పి ఆర్ సి ని వెంటనే విడుదల చేయాలని, కరుణ సమయంలో పెండింగ్లో ఉన్న అలవెన్స్ ఇవ్వాలన్నారు 32 రకాల రిజిస్టర్స్ వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వం సప్లై చేయాలన్నారు. ఐదు సంవత్సరాల నాణ్యమైన పెండింగ్ యూనిఫామ్ విడుదల చేయాలన్నారు ఆశ వర్కర్లకు ప్రసూతి సెలవులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు రమలక్ష్మీ, అమృత లక్ష్మి, ప్రవీణ, స్వర్ణలత, రమాదేవి, డివైఎఫ్ఐ నాయకులు నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.



పాదూరు శ్రీనివాస్ రెడ్డి మృతి

సీపీఐ(ఎం) నల్గొండ జిల్లా కమిటీ సంతాపం

నవతెలంగాణ -నల్గొండ

జనవిజ్ఞాన వేదిక ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ కార్యదర్శి కామ్రేడ్ పాదూరు శ్రీనివాస్ రెడ్డి సోమవారం సాయంత్రం ప్రమాదవశాత్తు మరణించారు. సైన్స్ ఉద్యమంలో, చదువు వెలుగులో కీలకంగా పనిచేశారు. శ్రీనివాస్ రెడ్డి మృతికి సీపీఐ(ఎం) నల్గొండ జిల్లా కమిటీ సంతాపం ప్రకటిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నదని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

వీవోఏల అక్రమ అరెస్టు దారుణం

నవతెలంగాణ -మునుగోడు

వివోఏలు తమ సమస్యల పరిష్కరించాలని శాంతియుతంగా సమ్మె నిర్వహిస్తున్న వీవోఏల ను అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం పేర్కొన్నారు. సోమవారం వీవోఏలు కలెక్టరేట్ ముందు నిర్వహించే ధర్నాలో పాల్గొనకుండా మహిళలు అని చూడకుండా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచడం రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇస్తున్న గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు . వీవోఏలు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం చేస్తున్న ఉద్యమానికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు . అరెస్టు చేసిన మహిళలకు ఆ పార్టీ సిఐటి నాయకులు సంఘీభావం తెలిపి ఆకలితో ఉన్న మహిళలకు అల్పాహారంను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి మిర్యాల భరత్ , సీఐటీయూ మండల కన్వీనర్ కురుకుప్పల ముత్యాలు తదితరులు ఉన్నారు.

రాజీవ్గాంధీ ప్రమాదబీమా చెక్కులు అందజేత

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం బట్టుగూడెంపంచాయతీ పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన కూన్రెడ్డి మల్లారెడ్డి కాంగ్రెస్లో సభ్యత్వం తీసుకున్నారు.ఇటీవల ప్రమాదవశాత్తు మరణించడంతో ఆయన సతీమణికి రాజీవ్గాంధీ ప్రమాద బీమా కింద మంజూరైన రూ.2లక్షల చెక్కును జెడ్పీ మాజీ వైస్చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్లో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ప్రమాదబీమా అండగా ఉంటుందన్నారు.రాష్ట్రంలో 90 రోజుల్లో 45లక్షల మంది కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాలను తీసుకున్నారని తెలిపారు. ఇప్పటివరకు 427 మంది సభ్యులు చనిపోయారని, వారందరికీ ప్రమాద బీమా అందుతున్నాయని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్రెడ్డి హామీ ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మెన్ రమావత్ శంకర్నాయక్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పగడాల నాగరాజు ఉన్నారు.

అంధుల పాఠశాలను కొనసాగించాలని ధర్నా

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న అంధుల పాఠశాలను కొనసాగించాలని కోరుతూ విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ పాఠశాలను కొనసాగించాలని కోరుతూ గత నెల 10వ తేదీన కలెక్టర్ ను కోరినప్పుడు పాఠశాల నిర్వాహకుడు చొక్కా రావు పాఠశాలను కొనసాగిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. నేడు అందుకు విరుద్ధంగా అక్కడ అరోరా హైస్కూల్ బోర్డు ఏర్పాటు చేసి ప్రైవేట్ పాఠశాలను నడపడానికి ప్రయత్నాలు చేస్తున్నాడని ఆరోపించారు. గతంలో అంధ విద్యార్థుల కోసం దాతల సహకారంతో డ్వాబ్ సంస్థ వారు భవనాన్ని నిర్మించారని తెలిపారు. డ్వాబ్ ప్రతినిధి చొక్కా రావు పాఠశాల మూసివేస్తున్నామని, టీసీ తీసుకొని విద్యార్థులను తీసుకెళ్లమని పదేపదే చెబుతున్నట్టు పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని భవనాన్ని స్వాధీనం చేసుకొని పాఠశాలను కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేనిపక్షంలో భవనాన్నైనా తమకు అప్పగించాలని అలా చేస్తే ఉపాధ్యాయులను నియమించి పాఠశాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు వై. సరిత, కే. సునీత, వై. నళిని, ఏ. శివరాణి, ప్రవళిక, కల్పన, లక్ష్మీకి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మంటలంటుకొని యాక్టివా దగ్ధం

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ఆలేరు పట్టణంలో భారత్ పెట్రోల్ బంకు వద్ద యాక్టివా వాహనం మంటలంటుకొని దగ్ధమైన సంఘటన సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. మంటలా అంటుకున్న సంఘటన గురించి స్థానికులు ఫైర్ స్టేషన్కు సమాచారం అందించగా ఫైర్ సిబ్బంది సంఘటన వద్దకు చేరుకొని మంటలను ఆర్పారు. బంకు సమీపంలోనే అగ్ని ప్రమాదం జరగడంతో స్థానికులు, పెట్రోల్ బంక్ వారు ఆందోళన చెందారు. పెట్రోల్ బంకులో అగ్ని ప్రమాద నివారణకు ఎలాంటి చర్యలు లేవని వాహనదారులు ఆరోపిస్తున్నారు. పెను ప్రమాదం తప్పినట్టు అయిందని వాహనదారులు చర్చించుకున్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

నవతెలంగాణ -అడవిదేవులపల్లి

నకిలీ విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హరిబాబు అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఫర్టిలైజర్ షాపులను ఎస్సై హరిబాబు ,మండల వ్యవసాయ అధికారి అర్చనతో కలిసి తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులందరికీ మంచి శాతం నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలని నకిలీ విత్తనాలు అమ్మితే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్టాక్ రిపోర్ట్, బిల్ బుక్స్, ఇన్వాయిస్ చెక్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు రావుల నరేష్, మహేష్ నాయక్, మరియు డీలర్లు తాళం కృష్ణ, పెద్ద లింగయ్య ,బొచ్చు వెంకట్ నారాయణ, టి కోటేశ్వరరావు, జడ బాలకోటి, పాల్గొన్నారు.

ఆశాలకు ఎగ్జామ్ రద్దు చేయాలి

నవతెలంగాణ -నల్లగొండ



20 సంవత్సరాలుగా ఆశ వర్కర్లుగా పని చేస్తున్న వారికి ఎగ్జామ్ పెట్టి తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించడం సిగ్గుచేటని వెంటనే ఎగ్జామ్ రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ పట్టణంలోని మాన్యం చెలక,పానగల్లు ,లైన్ వాడ, రాములబండ మెడికల్ ఆఫీసర్ లకు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి రాష్ట్రంలో ఆశా వర్కర్లు పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. ఆసుపత్రిలో డెలివరీలు చేయించడం ద్వారా మాత శిశు మరణాలను తగ్గించడంలో ఆశాలు వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఆశాలకు కనీస వేతనం 18 వేల రూపాయలకు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని జూన్ 5న ఆషాడే సమావేశాల సందర్భంగా పి హెచ్ సి ల ముందు, జూన్ 12న కలెక్టరేట్ ఆఫీస్ ముందు జరుగే ధర్నాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు శోభారాణి, ఇందిరా, వజ్రమ్మ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణ, భీమ గాని గణేష్, తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : గ్రామాలలో సంవత్సరాలు తరబడి నుండి ఆశ వర్కర్లుగా పనిచేస్తున్న ఆశాలకు ప్రభుత్వం పెట్టే ఎగ్జామ్స్ ను వెంటనే రద్దు పరచాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండా శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం జూన్ 5న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద జూన్ 12న కలెక్టరేట్ ముందు నిర్వహించే ధర్నాలను జయప్రదం చేయాలని స్థానిక మండల వైద్యాధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఆశా వర్కర్లకు పెరిగిన నిత్యవసర ధరల అనుగుణంగా జీతాలను పెంచి పిక్సుడు వేతనాలను నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఆశాలకు పని భారాన్ని తగ్గించి జాబ్ చాటును విడుదల చేయాలన్నారు. అధికారులను ఖాళీగా ఉన్న ఆశ పోస్టులను వెంటనే భర్తీ చేసి ఆశాలను ఉన్నత అధికారులు వేధిస్తున్న వేధింపులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మిరియాల భరత్ సహాయ కార్యదర్శి వరుకుప్పల ముత్యాలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల : ఆశావర్కర్స్‌కు ఎగ్జామ్ రద్దు చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో దామరచర్ల మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి దయానంద్ మాట్లాడుతూ ఎంతోకాలంగా ప్రజలకు సేవలందిస్తున్న ఆశాలకు పరీక్షలు పెట్టి తొలగించాలని చూడడం తగదని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ల యూనియన్ మండలఅధ్యక్షురాలు మహేశ్వరి జయమ్మ ఇందిరా, పద్మ , సిలువమ్మ తదితరులు పాల్గొన్నారు

యువత కాంగ్రెస్ ఆన్‌లైన్‌క్విజ్‌లో పాల్గొనాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్‌గోడ పత్రికలను ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఆరిఫ్ అధ్వర్యంలో సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆరిఫ్ మాట్లాడుతూ టీపీసీసీ ప్రధానకార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి ఆదేశాల మేరకు హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా రాజీవ్‌గాంధీ ఆన్‌లైన్ క్విజ్ పోటీలను రాష్ట్రవ్యాప్తంగా జూన్ 2న నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.క్విజ్‌లో యువత పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.పోటీలో పాల్గొనాలను కొనే వారు 7661899899 కు మిస్ కాల్ ఇచ్చి నమోదు చేస్కోవాలని పిలుపునిచ్చారు.గెలుపొందిన వారికి ల్యాప్‌టాప్, స్మార్ట్‌ఫోన్, ట్యాబ్‌లు బహూకరిస్తామన్నారు. నియోజకవర్గంలోని మహిళా టాపర్‌కు ఎలక్ట్రిక్ స్కూటర్ బహుమతి గా లబిస్తుంది అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఇంద్ర, నవీన్, సురేష్ ,సోహల్, ఇమ్రాన్, అజయ్, కిరణ్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

సెక్యూరిటీ గార్డులను రెగ్యులర్ చేయాలని వినతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

కొన్నేండ్లుగా మార్కెట్ కమిటీలలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులను రెగ్యులర్ చేయాలని కోరుతూ సోమవారం సీఎం కేసీఆర్‌కు మార్కెట్ సెక్యూరిటీగార్డులు కారింగుల అప్పయ్య, ఎస్‌కె.లాల్‌మహ్మద్, సీతా వెంకటేశ్వర్లు, శాసనాల రవీందర్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లడుతూ మార్కెట్ కమిటీలలో అతి తక్కువ వేతనంతో తాము సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్నామన్నారు.గోదాముల వద్ద కాపలాదారులుగాను,బిడ్డింగ్ దగ్గర పట్టిరాయడం, చెక్‌పోస్టుల వద్ద ఫీజులు వసూలు చేసి చలానా ద్వారా బ్యాంకులకు జమ చేయడం తదితర పనులను నిర్వహిస్తున్నామని తెలిపారు.చాలీచాలని వేతనాలతో తాము పనిచేస్తున్నామని పెరిగిన నిత్యావసర ధరలతో తమ కుటుంబాలు వీధిన పడే పరిస్థితులు దాపురించాయన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం రూ.30 వేలివ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, తన ఉద్యోగాలను రెగ్యులర్ చేసి తమకు అన్ని ప్రభుత్వ బెనిఫిట్‌లు అందేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మేకల వీరయ్య, ఎస్.ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

డా.భాగ్య రెడ్డి వర్మ 135 జయంతి వేడుకలు

నవతెలంగాణ -నలగొండ

ఆది హిందు ఉద్యమ పితా మహుడు డా.భాగ్య రెడ్డి వర్మ 135 వ జయంతి వేడుకలు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి అడిషనల్ ఎస్పీ కె ఆర్ కె ప్రసాద రావు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ మంజు, భార్గవి, వెల్ఫేర్ ఆర్.ఐ స్పర్జన్ రాజ్,ఏ. ఆర్.యస్. ఐ చిన్న బాబు,సిబ్బంది పాల్గొన్నారు.

యాదవ నూతన సొసైటీ ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ -రామన్నపేట



యాదవ నూతన సొసైటీని ఏర్పాటు చేయాలని కోరుతూతెలంగాణ రాష్ట్ర గోట్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మెన్‌డా. దూదిమెట్ల బాలరాజు యాదవ్ ను సోమవారం హైదరాబాదులో స్థానిక యాదవ్ సంఘం వారు కలిసి నూతన సొసైటీ ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దూదిమెట్ల బాలరాజ్ తెలంగాణ గోట్స్ ఎండి రామచందర్ తో ఈ విషయమై విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ నూతన సొసైటీ ఏర్పాటు కావడంతో లబ్ధి చేకూరే అవకాశం ఉందన్నారు.నూతన సొసైటీ తో ఏర్పాటుకు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చిన ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు జల్లెల పెంటయ్య యాదవ్, అధ్యక్షులు తిరుపాల మల్లయ్య యాదవ్, రేపాక లింగస్వామి యాదవ్, సాగర్ల శేఖర్ యాదవ్, జాల చంద్రియ యాదవ్, మచ్చ మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



దేశాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన బీజేపీ

సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

నవతెలంగాణ -మునుగోడు

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశాన్ని అప్పుల ఊబిలోకి నెట్టుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం విమర్శించారు. సోమవారం మునుగోడు మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థ లైన రైల్వే ఎల్ఐసి విమానయ రంగాలను కార్పోరేట్ వర్గాలకు కారు చౌకగా కట్టబెడుతూ దేశాన్ని అధోగతి పాలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ ప్రజాస్వామ్య వాదులపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. డిండి ఎత్తిపోతల పథకం చర్లగూడెం రిజర్వాయర్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు పక్కా ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని దళితులకు దళిత బంధు అమలు చేయాలని డిమాండ్ చేశారు .జూన్ 4న కొత్తగూడెంలో జరిగే సీపీఐ ప్రజాగర్జన సభను జయప్రదం చేయాలని కోరారు ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.అంజయ్య చారి, బొలుగూరి నరసింహ జి రామచంద్రన్ టి.వెంకటేశ్వర్లు, రామా చాపల శ్రీను, భాస్కర్, బిక్షం రెడ్డి ,సతీష్, సురేష్ పాల్గొన్నారు.



చెత్తను కాలువల్లో వేసి ఇబ్బందులు సృష్టించుకోవద్దు

మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజలు తమ ఇండ్లల్లో ఉత్పత్తి అయ్యే చెత్తను మురికికాలువల్లో వేసి నీళు ఆగేలా చేసుకుని ఇబ్బందులు పడొద్దని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు.రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సహకారంతో సోమవారం స్థానిక 29వ వార్డులో ఏర్పాటు చేసిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు.ప్రజలు కాలువల్లో చెత్తను వేయడంతో కాలువల్లో మురుగునీరు నిలిచిపోయి అందరూ ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. తమ ఇంట్లో ఉత్పత్తి అయ్యే చెత్తను ఇంటి ముందుకు వచ్చే మున్సిపల్ ట్రాక్టర్‌కు అందించాలన్నారు. ఇండ్లలో మిగిలిన ఆహారాన్ని తడి చెత్తగా మున్సిపల్ ట్రాక్టర్ కు అందించాలన్నారు. పొడి చెత్తను దాచి వార్డులో ఏర్పాటు చేసే ఆర్ఆర్ఆర్ కేంద్రాల్లో కిలో రూ.5కు విక్రయించాలన్నారు.ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం వార్డులో రోడ్లను శుభ్రం చేసి కాలువల్లో కూడికతీత పనులను చేపట్టారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి, 29వ వార్డు కౌన్సిలర్ అనంతుల యాదగిరి, ఈఈ జీకేడీ.ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, వార్డు అధ్యక్షుడు అనంతుల నాగరాజు, మెప్మా సిబ్బంది నళిని, గోపగాని సందీప్, గోపగాని నాగరాజు, జవాన్ వేణు తదితరులు పాల్గొన్నారు.



డిండి ప్రాజెక్టు నుంచి చందంపేట, నేరుడుగొమ్ము మండలాలకు కాల్వల ద్వారా నీరు

- **వారం రోజులో 25 కుంటలు,చెరువుల నింపేందుకు చర్యలు**

నవతెలంగాణ-చందంపేట

డిండి ప్రాజెక్టు నుంచి చందంపేట, నేరేడుగొమ్ము మండలాలకు కాల్వల ద్వారా సాగునీరందిస్తామని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ తెలిపారు.సోమవారం డిండి ప్రాజెక్టు నుంచి చందంపేట, నేరుడుగొమ్ము మండలాలకు కాల్వల ద్వారా నీటిని ఎమ్మెల్యే వదిలారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందంపేట, నేరుడుగొమ్ము మండలాలో వారం రోజులో 25 కుంటలు,చెరువుల నింపేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.మే నెలలో చెరువులు కుంటలు నింపుతున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు.నిజం కాలం నాటి కాల్వలకు మరమ్మతులు చేసి నీరు అందించిన ఘనత కేసీఆర్‌కు ఉందన్నారు.చందంపేట, నేరేడుగొమ్ము మండలాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా సాగు,తాగు నీరందిస్తున్నట్టు తెలిపారు.గతంలో ఎన్నడూ లేని విదంగా వేసవి కాలంలో పంటలకు నీరు అందించడం జరిగింది అని ఆయన తెలిపారు.నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే లక్ష్యమన్నారు.గతంలో 60 ఏండ్లు పాలించిన వారు ఎవరు కూడా డిండి ప్రాజెక్టు నుంచి చందంపేట, నేరేడుగొమ్ము మండలాలకు నీరందించలేదన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపిరాం, జెడ్పీటీసీ కేతావత్ బాలు,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, గోసుల అనంతగిరి,రమావత్ మోహన్ కృష్ణ,పల్స వెంకటయ్య,జక్కుల మున్నయ్య,బైరెడ్డి కొండల్ రెడ్డి,పాషా,బొడ్డుపల్లి కృష్ణ,శోభన్, సైదులు పాల్గొన్నారు.

సాయి నామస్మరణతో మారుమోగుతున్న చింతపల్లి సాయిసన్నిధి

నేటితో ముగియనున్న వారోత్సవాలు

నవతెలంగాణ-చింతపల్లి

మండల కేంద్రంలోని సాగర్ హైదరాబాద్ ప్రధాన రహదారి సమీపంలో శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో ఆదివారం 16వ వార్షికోత్సవ ముగింపు ఘనంగా నిర్వహించారు.ఈ ఉత్సవ కమిటీ లో భాగంగా ఉదయం వేదస్వతి గర్వాంత పూజలు ప్రాంతీయ పశుపాత రుద్రహోసనం మహా పూర్ణాహుతి సాయినాథ దత్తాత్రేయ విఘ్నేశ్వర సరస్వతి కాశీ విఘ్నేశ్వర స్వామి విగ్రహాలకు ఏకాదశ రుద్ర సహిత అష్టోత్తర శత కళాభిషేకం హారతి మహా పుష్ప మంత్రం అవతృత స్నానం మహా దర్శనం పండితులచే మహా ఆశీర్వాద వచనం పండిత తీర్మానం తీర్థ ప్రసాద వితరణ ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఆలయంలో 300 గోవుల సంరక్షణతో పాటు భక్తులకు అసౌకర్యం జరగకుండా నిత్యాన్నదానం నిర్వహించడం సంతోషకరమన్నారు.సాయంత్రం మొక్కపాటి బ్రహ్మం గురూజీ నేతృత్వంలో వారి శిష్యబృందంచే కోలాట ప్రదక్షిణతో అత్యంత అలంకారప్రాయంగా నిలిచింది.సాయి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ మంచికంటి ధనంజయ్య, ప్రధాన కార్యదర్శి కుమారిశెట్టి వెంకటయ్య,కోశాధికారి ఊరే కృష్ణయ్య, కార్యవర్గ సభ్యులు కుంభం పుల్లారెడ్డి, శ్రీనివాస్, జెడ్పీటీసీ కంకణాల ప్రవీణావెంకట్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గుండ్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాలవెంకట్‌రెడ్డి, కుంభంశ్రీశైలంగౌడ్ పాల్గొన్నారు.